వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 20, ఆగస్టు 2024 | 16 పేజీలు

## పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు త్వరగా
# అనుమతులు జారీ చేయాలి



16లో..



- ఛత్తీస్‌ఘడ్ టు ములుగు జిల్లాకి అక్రమ కలప రవాణాకి సూత్రధారులు ఎవరు..?
- పర్మిట్ పేరుతో జీరో దందాకు తెరలేపుతున్న స్మగ్లర్లు
- పర్మిట్ 100 అడుగులకు ఉంటే 1000 అడుగుల కలప దందా..
- కలప స్మగ్లర్లతో ఇద్దరు ఆటవీ శాఖ అధికారులు కుమ్మక్కు..?
- అటవీ సమీప గ్రామాల్లో భారీగా కలప నిలువలు..?
- అటవీ శాఖ తనిఖీ కేంద్రాల్లో కరెన్సీ కట్టలతో బేరాలు..?
- జిల్లా అటవీ శాఖ ఉన్నత అధికారులు దృష్టిసారిస్తే అక్రమ కలప రవాణాకి చెక్

## సరిహద్దులు దాటుతున్న
# కలప దందా...



2 లో..

ములుగు క్రైమ్, ప్రభాతవార్త : మన్యంలో కలప స్మగ్లర్లు పెట్రేగిపోతున్నారు. అక్రమ దనార్జనే ధ్యేయంగా అటవీ సంపదను సొమ్ము చేసుకుంటున్నారు. కంచే చేను మేసింది అన్న చందంగా ఉంది.. అటవీ శాఖ అధికారుల తీరు. అక్రమ కలప రవాణాను అరికట్టాల్సిన అధికారులే కలప స్మగ్లర్లకు పరోక్షంగా అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు మన్యంలో గుప్పుమంటున్నాయి. గతంలో దొంగ చాటున అటవీ ప్రాంతం నుంచి మోసుకొచ్చి కలప అమ్మకాలు చేసే అక్రమార్కులు ఇప్పుడు ఏకంగా రహదారి మార్గంలోనే వాహనాల ద్వారా తరలిస్తున్నారంటే ఉన్నత స్థాయి అధికారుల హస్తం కూడా ఉన్నాయన్న ప్రజల ప్రశ్నలపై అటవీశాఖ అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

## తమ్ముళ్లకు రాఖీ కట్టి
# తనువు చాలించిన అక్క



2లో..

- ఆకతాయి వేధింపులు తాళలేక గడ్డిమందు తాగిన యువతి
- ఇక బతకనని డిసైడ్ అయిపోయి చివరి రాఖీ పండుగ జరుపుకున్న బాధితురాలు
- మహబూబాబాద్ జిల్లాలో కలచివేసిన ఘటన

నర్సింంహులపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త : పురుగుల మందు తాగి మృత్యువుతో పోరాడుతున్న ఓ యువతి ఆఖరి సారిగా తన తమ్ముళ్లకు రాఖీలు కట్టి తనువు చాలించిన విషాద ఘటన మహబూబాబాద్ జిల్లాలో జరిగింది. రాఖీ పౌర్ణమి రోజు తమ్ముడికి రాఖీ కట్టాలనే కోరిక తీరకుండానే తాను చనిపోతానేమో అనుకున్న ఆ యువతి తన తోడబుట్టిన తమ్ముడితో పాటు వరసకు తమ్ముడైన పెదనాన కొడుకుకు కూడా రాఖీపౌర్ణమికి రెండు రోజుల ముందే రాఖీలు కట్టింది.

## ప్రజాసమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



16లో..

జనగామ కలెక్టరేట్, ప్రభాతవార్త : జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.



2 లో..

## పోడుపై అటవీశాఖ
# నజర్

- ఆక్రమించిన వారిపై చర్యలకు సమాయత్తం
- జాబితా సిద్ధం చేస్తున్న అటవీ అధికారులు..?
- రాంపూర్ నార్త్ 4 బీట్ పరిధిలో రక్షిత అటవీ ప్రాంతంలో చెట్లను నరికివేస్తున్నట్లు సమాచారం

భూపాలపల్లి, ఆగస్టు19, ప్రభాతవార్త: అటవీశాఖకు చెందిన భూములను ఆక్రమంగా పోడు చేసుకొని సాగు చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకునేందుకు ఆ శాఖ రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు రెంజ్‌ల పరిధిలో అటవీశాఖకు చెందిన రిజర్వ్ ఫారెస్ట్ భూములను ఆక్రమించి చదును చేసి సాగుచేసుకుంటున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ
సృజనాత్మకతతోముందుకు సాగుతున్న
వార్త 28వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక


శుభాకాంక్షలు
మహబూబాబాద్ జిల్లా ప్రజలు

# సరిహద్దులు దాటుతున్న కలప దందా...

మొదటి పేజీ తరువాయి

అడవికి రక్షణగా ఉండాల్సిన కలపను ధ్వంసం చేస్తున్న మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రజలు అంటున్నారు. దండిగా ముట్టిన కరెన్సీ కట్టలతో కర్ర దందా కనపడనట్టే నిద్రనటిస్తున్నారని, చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మామూళ్ళ మత్తులో నిర్లక్ష్యం వినబడుతున్నాయి.

**సరిహద్దులలో నిఘా వైఫల్యం...**

ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని వెంకటాపురం పలిమెల, ఏటూరునాగారం ఉత్తర అటవీ రేంజీలు గోదావరి పరివాహకంగా ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర అభయారణ్యాలకు చెంతనే ఉండటంతో కలప అక్రమ రవాణా ఈ మార్గాల ద్వారా సరిహద్దులు దాటుతోంది. ఆ రాష్ట్రాల్లోని టేకు దుంగలను సులభంగా సేకరిస్తున్న అక్రమార్కులు సునాయసంగా వాజేడు, వెంకటాపురం, చర్ల మండలాల సాక్షిగా నిత్యం పెద్ద ఎత్తున అక్రమ కలప దందా జోరుగా సాగుతోంది. ఇక్కడ నుండి పారిశ్రామిక ప్రాంతాలైనా భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం మీదుగా హైదరాబాద్‌కు, పూసూరు బ్రిడ్జి మీద జాతీయ రహదారిపై ఏటూరునాగారం నుండి వరంగల్, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు అక్రమ రవాణాకు ఒడిగడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో తక్కువ ధరకే టేకు లభ్యమవుతుండటంతో దొడ్డిదారిన తరలించి దోపిడీని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. కాసులు కురిపిస్తున్న స్మగ్లింగ్ సరిహద్దుల్లో కలప అక్రమ రవాణా స్మగ్లర్లకు కాసులు కురిపిస్తుంది. పొరుగు రాష్ట్రాల్లో అక్రమ రవాణాపై నియంత్రణ లేకపోవడంతో ఇక్కడ మాఫియా రాజ్యమేలుతోంది. ఆ రాష్ట్రంలో దొడ్డిదారిన లభ్యమయ్యే 7అడుగుల పొడువు, 9 అంగుళాల మందం, 9 అంగుళాల వెడల్పుతో ఉండే దుంగ రూ. 3000 నుంచి రూ. 3500 వరకు కొనుగోలు చేస్తున్నారు. తక్కువ ధరకు కొన్న కలపను 6 వేల నుంచి రూ. 6500 విక్రయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. ఈప్రాంతంలో అటవీశాఖ మెరుపు దళంతో పాటు ప్రత్యేక బృందాలతో నిరంతరం నిఘా పెడితేనే అక్రమాలకు చెక్‌పడనుంది.

**ఉన్నతాధికారుల సమాచారంతో అక్రమ కలప రవాణాకి అడ్డుకట్ట :**

ఆదివారం (18 ఆగస్టు 2024) నాడు అటవీ శాఖ ఉన్నతాధికారుల విశ్వసనీయ సమాచారంతో ములుగు జిల్లా వెంకటాపురం ఫారెస్ట్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అలుబాక సెక్షన్ ఆఫీసర్ చంద్రమోహన్ కొత్త గుంపు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, మౌనిక, బేస్ క్యాంప్ సిబ్బందితో తిప్పాపురం నరపాంతో బొలెరో పికప్ వాహనంలో టేకు దుంగలతో ఉన్న వాహనం స్వాధీనం చేసుకున్న విషయం అలుబాక ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చంద్రమోహన్ మీడియాకి తెలిపారు. స్వాధీనం చేసుకున్న కలప 1,876 సిఎంటి ఉంటుందని, రెండు లక్షల 52 వేల రూపాయలు విలువ ఉంటుందని మీడియాకు తెలిపారు. ఈ మేరకు అటవీ సంరక్షణ చట్టాల ప్రకారం కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న టేకు కలప, వాహనాన్ని వెంకటాపురం మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి, ఆదివారం ఉదయం తరలించారు.

**కలప జీరో దందా :**

జిల్లాకు సరిహద్దున ఉన్న ఛత్తీస్‌ఘఢ్‌లోని జగదల్పూర్ సుక్మా తదితర కేంద్రాల నఉంచి కలపను కొనుగోలు చేస్తున్నారు. ఇందుకు 100 అడుగుల టేకు కలప కొంటే 500 అడుగులకు పర్మిట్లు ఇస్తున్నారు. ఈ పర్మిట్ జిరాక్స్ పత్రాల వెనుక ఎఫారెస్టెన్ డిపార్ట్‌మెంట్ ముద్ర వేస్తున్నారు. తెచ్చిన కలపను తమ కార్ఖానాలోన్ల కారెనపంటర్లు నిల్వ ఉంచుకుంటున్నారు. కొందరు అధికారులే జిల్లాలోని అడవుల నుంచి టేకు సైజులను తెప్పించుకొని తమకు అనుకూలంగా ఉన్న కార్పెంటర్లతో తలుపులు, దర్వాజాలు, మంచాలు, కిటికీలు, ఇతర గృహోపకరణాలు చేసి అమ్ముతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని సందర్భాలోన్ల ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలో కలప అమ్మే కేంద్రాల నిర్వాహకులు 50 పర్మిట్లు ఉన్న పుస్తకాలను కార్పెంటర్లకు అద్దెగొలుగా ఇస్తున్నారు. వాటిటి సాయంతో జిల్లాలోని అక్రమ కలపను సక్రమంగా చూపి తప్పించుకుంటున్నారు. ఈ జీరో కలపతో వస్తువులు తయాచేసి వాజేడు, వెంకటాపురం, ఏటూరునాగారం, చరన్ల సమీపంలో నిర్మిస్తున్న నూతన బహుళ అంతస్తుల భవనాలకు ఇతర ప్రాంతాలకు తరలించి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు.

**అటవీ శాఖ అధికారఉల నిర్లక్ష్య ఫలితమే అక్రమ కలప రవాణా**

**పూనేం సాయి: గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి**



అంతరాష్ట్ర సరిహద్దులలో ఉన్న ఛత్తీస్ ఘడ్ మీదుగా వవాజేడు, వెంకటాపురం, చర్ల మండలాల సాక్షిగా నిత్యం పెద్ద ఎత్తున అక్రమ కలప దందా జోరుగా సాగుతోంది. ఇక్కడ నుండి పారిశ్రామిక ప్రాంతాలైనా భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం మీదుగా హైదరాబాద్‌కు, పూసూరు బ్రిడ్జి మీద జాతీయ రహదారిపై ఏటూరునాగారం నుండి వరంగల్, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు నాణ్యమైన టేకు కలప అక్రమ రవాణాకు స్థానికంగా ఉన్న కొందరు అటవీ శాఖ సిబ్బందితో కూడిన పెదనద నెట్వర్క్ ఉంది. నేషన్ హైవేపై ఉన్న ఏటూరునాగారం, పసర అటవీ శాఖ తనిఖీ కేంద్రాలలో పనిచేస్తున్న కొందరు అధికారుల అండదండలతో కలప స్మగ్లర్లకు ఈ రహదారి రాజబాటలా మారింది. కొన్ని సందర్భాలలో ప్రధాన రహదారి వెంట కలప రవాణాకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని గోదావరి నదిమీదుగా వెంకటాపురం మండలం ఎదిర గ్రామం నఉంచి భూపతిరావు పేట రేవుకు, పేరూరు నుండి తుపాకులగూడెంకు ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలో ఉన్న తాళ్లగడ్డ నుండి తుపాకులగూడెంకు కూడా పడవల ద్వారా అక్రమంగా కర్ర తరలిస్తున్నారనే విషయంపై కూడా అధికారుల దృష్టి సారించాలి. స్థానికంగా ఉన్న అటవీశాఖ చెక్‌పోస్టుల్లో కొందరు స్మగ్లర్లతో చేతులు కలిపి వారు విధుల్లో ఉన్న సమయంలో గుట్టు చప్పుడు కాకుండా అక్రమ కలపను సరిహద్దులు దాటిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం పట్టుపడితే దొంగ.. పట్టుబడకపోతే దొర అన్న సామెతల కొందరు అటవీ శాఖ అధికారుల తీరు ఉందనే విమర్శలు ఉన్నాయి.

# పోడుపై అటవీశాఖ నజర్

మొదటి పేజీ తరువాయి

భూపాలపల్లి జిల్లాలోని పలు అటవీశాఖ రేంజ్‌ల పరిధిలో గల రిజర్వ్ ఫారెస్ట్ భూములను పోడు చేసుకుంటున్న వారి జాబితాను తయారు చేస్తున్నట్లు సమాచారం. ఇందులో అనేకమంది ప్రభుత్వ, సింగరేణి ఉద్యోగులు తక్కువ ధరలకు మధ్య దళారుల నుండి రిజర్వ్ ఫారెస్ట్ భూములను కొనుగోలు చేసి పోడు చేసుకున్న వైనంపై విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల అటవీశాఖకు చెందిన భూమిని అక్రమంగా నరికి చదును చేస్తున్న క్రమంలో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీ శాఖ అధికారి జె వసంత తెలిపారు. భూపాలపల్లి జిల్లా పరిధిలోని రాంపూర్ నార్త్ 4 బీట్ పరిధిలో రక్షిత అటవీ ప్రాంతంలో పవర్ మిషన్‌తో చెట్లను నరికివేస్తున్నట్లు సమాచారం రావటంతో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బస్వ నరేష్ ఆధ్వర్యంలో తనిఖీ చేయగా ఆ ప్రాంతంలో భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామానికి చెందిన సింగరవేణి నరేందర్‌ను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. దీంతో భూపాలపల్లి పట్టణంకు చెందిన కేటీకే 5వ గనిలో పనిచేస్తున్న తుమ్మేటి రఘోత్తంరెడ్డి ఒక్కో చెట్టుకు రూపాయలు 500 చొప్పున నరికి 20 ఎకరాలను చదును చేసి ఇచ్చేట్లు ఒప్పందం చేసుకొని సింగరవేణి నరేందర్‌కు రూ. 40 వేలను ముట్టచెప్పినట్లు వెల్లడించారు. తదుపరి రఘోత్తంరెడ్డిని విచారణ చేయగా నాగారం గ్రామంలోని మధ్యవర్తుల ద్వారా అటవీ భూమిని కొనుగోలు చేసినట్లు ఒప్పుకోవటం జరిగిందన్నారు. ఇందుకు గాను ఇద్దరిపై జీవ వైవిధ్య చట్టం, అటవీ సంరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. అటవీశాఖకు చెందిన భూమిని అక్రమంగా చెట్లను నరికినా, పోడు భూమి అని చదును చేసినా , కొన్నా, అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎఫ్ఓ వసంత తెలిపారు. కొంత మంది దళారుల మాటలు నమ్మి అటవీశాఖకు చెందిన భూములను కొని మోసపోరాదని, అటువంటి సమాచారం ఉంటే తమ శాఖకు తెలియపరచాలని కోరారు. ఇదిలా ఉండగా సింగరేణి ఉద్యోగం చేస్తున్న రఘోత్తంరెడ్డి విషయంలో ఆ శాఖ అధికారులకు శాఖ పరమైన చర్యల కోసం పిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. కాగా రిజర్వ్ ఫారెస్ట్‌కు చెందిన భూములను పలువురు సింగరేణి, ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు పోడు చేసుకున్నట్లు గుర్తించినట్లు, ఈ విషయంలో విచారణ కొనసాగుతుందని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నరేష్ తెలిపారు. నిబంధనలు అతిక్రమించి అటవీశాఖకు చెందిన భూములను ఆక్రమించి పోడు చేసుకుంటున్న వ్యవహారంలో తమ శాఖ తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు.

# ట్రైబల్ మ్యూజియంను సందర్శించిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ బృందం

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైనింగ్ ఇన్స్టిట్యూషన్ అహ్మదాబాద్ నుంచి వచ్చిన సంకల్ప బృందంతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సందర్శించారు. మ్యూజియంలోని పాతతరంకు సంబంధించిన ప్రతి ఒక్క వస్తువుకు సంబంధించిన అంశం గిరిజనులు వాడిన వస్తువుల విధానం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆదివాసీ గిరిజన గ్రామాలలోని జీవన విధానాలు, సాంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చాలా భిన్నంగా ఉంటాయని, ఆదివాసీ గిరిజన గ్రామాలలో ఏ కార్యం తలపెట్టిన తప్పనిసరిగా పూజా కార్యక్రమాలు ఊరంతా కలిసి చేస్తారని ఆయన వారికి వివరించారు. ఇప్పటికి కొన్ని ఆదివాసీ గిరిజన గ్రామాలలో పాత సాంప్రదాయాలు పాటిస్తూ నేటి తరానికి మార్గదర్శకులుగా నిలుస్తూ గిరిజనుల సంస్కృతి, సాంప్రదా యాలు అంతరించిపోకుండా కాపాడు కోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం మ్యూజి యంలో పొందుపరిచిన కళాకృతులను బృందం సభ్యులతో కలిసి పరిశీలించిన నాయక పోడు, కోయతెగ కళాకారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ట్రైబల్ మ్యూజియంను అభివృద్ధి పరచాలంటే మ్యూజియం లోని కళాకృతులు బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా ఉండాలని అన్నారు. మనలో ఉన్న కళను వేరేవారు గుర్తించాలంటే మనం తయారు చేసిన వస్తువులను టూరిస్టులు ఆకర్షించే విధంగా ఉండి, పది కాలాల పాటు మన్నికగా ఉండేలా తయారు చేయాలని అన్నారు. త్వరలో ఇక్కడ ఉన్న వివిధ కళారూపాలు తయారు చేస్తున్న కళాకారులను హైదరాబాద్‌కు పంపి పెద్ద పెద్ద మాల్స్‌లలో ఉండే విధంగా అవగాహన కల్పిస్తామని, మీరు తయారు చేసే వస్తువులే కోయ బొమ్మలే కాకుండా ఇంటికి పనికి వచ్చే ప్రతి వస్తువును శాస్త్రీయ పరంగా తయారు చేసి అమ్ముకాలు జరిపేలా చూస్తామని, మ్యూజియం చూడడానికి వచ్చే ప్రతి ఒక్కరు ఆదివాసీ వంటకాలు ఆదివాసీ వంటకాలు తయారు చేసి ఆదివాసీ వంటకాలు రుచి చూసి, ఈ కళాకృతులకు సంబంధించిన ప్రతి వస్తువును ఆర్డర్ తీసుకుని వారికి నెలలో అందించినప్పుడే మీ కళలపై వచ్చిన వారికి నమ్మకం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మణెమ్మ, ఏసీఎంఓ రమణయ్య, ఏటీడీఓ అశోక్‌కుమార్, ఆర్ట్ నరసింహా రావు, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి పాల్గొన్నారు.



## తమ్ముళ్లకు రాఖీ కట్టి

# తనువు చాలించిన అక్క

మొదటి పేజీ తరువాయి


ఆ తెల్లవారే ఆదివారం రోజు ఆ యువతి తుదిశ్వాస విడిచింది. ఈ విషాద ఘటన పలువురిని కంటతడి పెట్టించింది. వివరాలిలా ఉన్నాయి. ఆకతాయిల వేధింపులతో పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండలం లాలితండాకు చెందిన ఓ యువతి (17) కోదాడలో పాలిటెక్నిక్ చదువుతోంది. ఖమ్మంకు చెందిన ఓ యువకుడు తనను ప్రేమిస్తున్నానని వేధింపులకు గురిచేస్తుండడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక కుమిలిపోయిన ఆ యువతి చివరకు పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ సమాచారం అందుకున్న ఆమె కుటుంబ సభ్యులు వెంటనే యువతిని ఆసుపత్రిలో చేర్పించారు. తన పరిస్థితి సీరియస్‌గా ఉందని అర్థం చేసుకున్న ఆ యువతి ఆ పరిస్థితిలో కూడా రాఖీ పౌర్ణమి గురించి ఆలోచించింది. తన తమ్ముడికి రాఖీ కట్టకుండానే కన్ను మూస్తానేమో అనుకుంది. తమ్ముడికి రాఖీ కట్టాలన్న తన కోరికను తన వాళ్లకు చెప్పుకుంది. అక్కను చూసేందుకు ఆసుపత్రికి వచ్చిన తన తమ్ముడితో పాటు తన పెదనాన కుమారుడికి కూడా శనివారం రాఖీలు కట్టింది, తమ్ముడిని దగ్గరకు తీసుకొని ముద్దాడింది. మృత్యువుతో పోరాడుతూ అలసిపోయిన ఆ యువతి ఆ తెల్లవారే కన్నుమూసింది. ఇదిలా ఉండగా వేధింపులకు పాల్పడిన ఆకతాయిలపై నర్సింహులపేట పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిసింది.

# వైద్యవృత్తిని అబాసుపాలు చేస్తున్న వైద్యురాలి సర్టిఫికేట్‌ను రద్దు చేయాలి

**–సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని ఎస్బీఐ ఆఫీసు దగ్గర గల ప్రైవేటు వైద్యశాల లోని వైద్యురాలు గత నాలుగు నెలల కిందట తల్లికి తెలియకుండా బిడ్డను రూ.2లక్షలకు విక్రయం చేసిందని, వారిపై ఇప్పటి వరకు వైద్యశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ పార్టీ తరుపున దాసరి సాయి ఆసహనం వ్యక్తం చేశారు. సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. చర్యలు తీసుకోకపోవడం కారణంగా మళ్ళీ అదే ఆసుపత్రిలో డెలివరీ కోసం వచ్చిన మహిళలకు కడుపు కోతే మిగిలిందని, చర్ల, వెంకటాపురం మండలాల నుంచి వచ్చిన గర్భిణీ స్త్రీలకు సకాలంలో వైద్యం అందక బిడ్డలు చనిపోయినా ప్రభుత్వ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా వారికి నచ్చిన రీతిలో విచారణ చేసి చేతులు దులుపుకున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు ఆసుపత్రిలో అబార్షన్ చేసి, దొడ్డిదారిన డబ్బులు సంపాదించడానికి ఆ మార్గాన్ని ఎంచుకుని స్త్రీలకు కడుపు కోతను మిగిలిస్తున్నారని మండిపడ్డారు. ఇదే క్రమంలో గత కొన్ని రోజుల కిందట భద్రాచలం బ్రిడ్జి కింద మగ శిశువు వదిలేసిన సంఘటన వెలుగు చూసిందని, ఆ ఘటనపై శిశువుకు జన్మనిచ్చిన తల్లి మీడియా ముందుకు వచ్చి నాకు న్యాయం చేయాలని కోరుతున్న ఘటన కలచి వేసిందని అన్నారు. ఈ విషయాలపై సమగ్ర విచారణ చేసి గతంలో జరిగిన విషయాలను దృష్టిలో పెట్టుకుని ఈ నెల 12వ తేదీన జరిగిన సంఘటనపై పూర్తి విచారణ చేసి వైద్యశాఖ అధికారులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ స్పందించి హాస్పిటల్‌ను సీజ్ చేసి, డాక్టర్ సర్టిఫికేట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల పార్టీ ఆధ్వర్యంలో హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ డివిజన్ నాయకులు మునిగేలా శివప్రశాంత్, కొండా చరణ్, బుర్ర నారాయణ, మల్లయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాఖీపౌర్ణమి సందడే సందడి

గూడూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త

రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా సోమవారం మండలంలోని గ్రామగ్రామాన, ఇంటింటికి ఆడపడచుల సందడి కనిపించింది. అప్యాయంగా, ఆత్మీయంగా తమ వెంట తెచ్చుకున్న రాఖీలను తమ సోదరులకు కట్టి మిఠాయిలు తినిపించి హడావిడి చేసారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా గూడూరులో రాఖీల విక్రయం కొరకు అడుగడుగున దుకాణాలు వెలిసాయి. మూడు రోజులుగా పెద్ద మొత్తంలో రకరకాల రాఖీలను అమ్మకాలకు సిద్దం చేసి అందరినీ ఆకర్షించే విధంగా అమర్చి పెట్టారు. గూడూరు మండల కేంద్రం నుండి బస్సుల్లో, ఇతర వాహనాల్లో తరలివెళ్లే మహిళలు ఇక్కడే అవసరమైన రాఖీలు ఖరీదు చేసుకొని వెళ్లగా ఇతర ప్రాంతాల నుండి గూడూరుకు చేరుకున్న మహిళలు కూడా ఈ దుకాణాల్లోనే రాఖీలు కొనుగోలు చేయడంతో ఈ దుకాణాల వద్ద సోమవారం కోలాహలం చోటు చేసుకుంది. ఇంటింటా చిన్న పిల్లలు మొదలు పెద్దల వరకు తమ సోదరులకు రాఖీలు కట్టే సంబురాలలో తేలిపోయారు. దూర ప్రాంతాల్లో ఉండే తమ అక్కాచెల్లెళ్లు రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీలు కట్టేందుకు తమ వద్దకు రావడంతో సోదరులు, తల్లిదండ్రులు ఆనందోత్సాహాల్లో తేలిపోయారు. విందులు వినోదాలతో సంబురాలు జరుపుకున్నారు. ఆడపడుచుల రాకపోకలతో సోమవారం గూడూరు బస్టాండ్ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.



# గూడూరు వార్త




## గూడూరులో ప్రపంచ ఫోటోగ్రాఫీడే

గూడూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త



ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం గూడూరు ప్రపంచ ఫోటోగ్రఫీడే వేడుకలను నిర్వహించారు. ఈమేరకు గూడూరులోని ప్రధాన రహదారిపై ఉన్న ఫోటో స్టూడియో వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు చెన్నబోయిన లక్ష్మణ్ అసోసియేషన్ జెండాను ఎగురవేసారు. చరిత్రకు సజీవ సాక్షంగా నిలిచే ఫోటోగ్రఫీ కళ అనేక కొత్త హంగులతో ముందుకు వెళుతున్నదన్నారు. ఫోటో, వీడియో గ్రాఫర్లు అందరు ఈ సందర్భంగా పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు అయినవోలు బాలచందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు నాసర్, మండల కార్యదర్శి అజ్మీర వెంకట్, ప్రభాకర్, శ్రీరాం, లాల్‌సింగ్, చంద్రశేఖర్, నరసింహా, ముఖేష్, అజయ్, మహేష్, సలీం, నవీన్, కరుణాకర్, కొమురయ్య, మంగీలాల్, రాజేష్, సతీష్, శ్రీధర్, దినేష్ పాల్గొన్నారు.

## గంగారం మండలంలో రాఖీపౌర్ణమి వేడుకలు

గంగారం, ఆగస్టు 19, ప్రభాతవార్త



ఎజెన్సీ ప్రాంతంలోని గంగారం మండలంలో సోమవారం రాఖీపౌర్ణమి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ల ఆత్మీయ బంధానికి గుర్తుగా జరుపుకునే రాఖీ పండుగ రోజు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఉదయం నుండే ఆడపడుచులు తమ సోదరుల వద్దకు తరలివెళ్లడం కనిపించింది. తమ అక్కలు, చెల్లెళ్ల చేత రాఖీలు కట్టించుకున్న సోదరులు వారి ఆశీర్వాదం తీసుకున్నారు. సామూహికంగా పండుగ సంబురాలు జరుపుకున్నారు.

## ఘనంగా రక్షా భంధన్ వేడుకలు

కేసముద్రం, ఆగస్టు 19, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆడపడచులు తమ సోదరులకు ఆప్యాయంగా రాఖీలు కట్టి ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందోత్సాహాల మధ్య సామూహిక భోజనాలు చేసారు. అనుబంధాలు, ఆత్మీయత, కుటుంబ బంధాలు కనుమరుగవుతున్న ఈ రోజుల్లో రాఖీ పౌర్ణమి వేడుక అందరికీ మళ్లీ ఆ బంధాలను గుర్తు చేసిందన్నట్లుగా ఇంటింటికి పండుగ సందడి కనిపించింది. కొన్ని చోట్ల స్వయాన తోబుట్టువులే కాకుండా ఆత్మ బంధువుల మధ్య కూడా రక్షాబంధన్ వేడుక సంబరాన్ని నింపింది.

## ఆరోగ్యమిత్రల వేతనాలు ట్రస్టు ద్వారా చెల్లించాలి

గూడూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త



ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో తమ సేవలందిస్తున్న ఆరోగ్యమిత్రల వేతనాలను జిఓ నం.60 ప్రకారం నెలకు రూ.22750లు చెల్లించాలని, అదికూడా ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా ట్రస్ట్ ద్వారా చెల్లించాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆరోగ్య మిత్రల విభాగం జిల్లా అధ్యక్షుడు రాసాల శ్రీనివాస్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు సోమవారం గూడూరు సిహెచ్‌సిలో వైద్యాధికారికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పిఆర్‌సిలో కూడా ఆరోగ్యమిత్రలకు కనీస వేతనంగా రూ.35వేలు నిర్ణయించి వేతనంతో పాటు టిఎ డిఎ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆరోగ్య మిత్రలకు షఫ్లింగ్ విధానాన్ని రద్దు చేయాలని, 16 సంవత్సరాలుగా పిహెచ్‌సిలలో పని చేస్తున్న వారిని తిరిగి పిహెచ్‌సిలలోనే నియమించాలని, ఆరోగ్యశ్రీలో ఉన్న ఖాళీలను భర్తీ చేసి ఆరోగ్యమిత్రలకు సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేసారు. విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఉద్యోగులందరికీ హెల్త్‌కార్డు సౌకర్యం కల్పించాలని కోరారు. తమ కోర్కెల పరిష్కారం దిశగా ప్రభుత్వానికి ఎన్ని మార్లు విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండా పోతున్నదని, అందు వల్ల ఈనెల 20 తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్లేందుకు నిర్ణయించామని శ్రీనివాస్ తెలిపారు. ఈలోపు ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించాలని కోరారు.

## కేసముద్రంలో జంద్యాల పూర్ణిమ వేడుకలు



కేసముద్రం, ఆగస్టు 19, ప్రభాతవార్త

కేసముద్రంలోని పద్మశాలీ సంఘ భవనంలో సోమవారం పద్మశాలీ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు జంధ్యాల పూర్ణిమ వేడుకను జరుపుకున్నాయి. ఈ సందర్భంగా పూజారి జంజిరాల సోమేశ్వర్ దేవతారాధన స్తోత్రం చేస్తూ కాశీ పుణ్యక్షేత్రం నుండి తెచ్చిన నూతన యజ్ఞోపవీతాలను ఆయా కుటుంబాల వారిచేత ధరింపజేసారు. భక్త మార్కండేయుని ఆశీస్సుల కోసం ప్రత్యేక పూజాలు చేసారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు సామల నరసయ్య, మామిడాల శ్రీనివాస్, సామల రమేష్, మిడతనపల్లి ప్రకాష్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, నర్సయ్య, సూరయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు వ్యవసాయాధికారిగా అబ్దుల్ మాలిక్

గూడూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త



గూడూరు మండల వ్యవసా యాధికారిగా ఎండి అబ్దుల్ మాలిక్ బదిలీపై వచ్చారు. ఇక్కడ గతంలో ఏడు సంవత్సరాల పాటు ఎఓగా విధులు నిర్వహించిన ఆల్లె రాకేష్ హన్మకొండ జిల్లాకు బదిలీపై వెళ్లగా నిజామాబాద్‌లో ఇంతకాలం విధులు నిర్వహించిన అబ్దుల్‌మాలిక్ గూడూరుకు బదిలీపై వచ్చారు. కాగా సోమవారం కాం ్యలయానికి హాజరైన ఆయన ఆ తర్వాత మహబూబాబాద్ ఎడిఎ కార్యాలయంలో రిపోర్టు చేసేందుకు వెళ్లారు. మంగళవారం పూర్తి భాధ్యతలు చేపట్టనున్నట్లు ఎఓ మాలిక్ తెలిపారు.

## కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీల పై చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలి

కొత్తగూడ ఆగస్టు 19 ప్రభాతవార్త

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 22 న హైదరాబాద్ లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కొత్తగూడ,గంగారం సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.వంద రోజుల్లో నాలుగు వందల ఇరవై సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి కొన్నిటిని మాత్రమే అడపా దడపా అమలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ పబ్బం గడుపుతుందని ఆయన అన్నారు.మహిళలకు ఉచిత బస్ సౌకరంతోపాటు వారికి ఇస్తామన్నా రూ.2500 లను వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని,అదేవిధంగా పోడు భూములకు పట్టాలు గిరిజన గిరిజనేతలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.కేసిఆర్ ఇచ్చిన రూ.2000 పించన్ ను 4000లకు పెంచుతామని హామీ ఇవ్వడం తప్ప నేటికి అది అమలు చేయక వృద్ధులు,వితంతులు,వికలాంగులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.వారికి ఇచ్చే 4000 పింఛన్ 5000 అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని ఈనెల 22న జరిగే ధర్నా కార్యక్రమాన్ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## తోబుట్టువుల బంధాన్ని శాశ్వతంగా నిలిపేదే రక్షాబంధన్

నూతనకల్,19ఆగష్టు,ప్రభాతవార్త:

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో రక్షబంధన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ పండుగను ఆడపడుచులు తమ రక్తంపంచుకు పుట్టిన సోదరులకు సోదరభావనలతో రాఖీ కడుతూ తమ ఆత్మీయ బంధాలను చాటుకున్నారు.ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తోబుట్టువుల బంధాన్ని శాశ్వతంగా నిలిపేది రక్షాబంధన్ మాత్రమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు, మహిళలు వేడుకలను నిర్వహించారు.

## అనంతారంలో వినూత్న రీతిలో వృక్షా బంధన్

పెన్‌పహాడ్,19ఆగష్టు,ప్రభాతవార్త:

మండల పరిధిలోని అనంతారం గ్రామంలో సిజిఆర్ ఆదేశానుసారం గ్రామ యువకుల ఆధ్వర్యంలో వినూత్న రీతిలో సోమవారం వృక్షా బంధన్ నిర్వహించారు.మేము చెట్టుకు రక్ష-చెట్టు మాకు రక్ష అంటూ నినాదాలు చేసుకుంటూ చెట్టుకు రాఖీ కట్టారు. పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచేందుకు చెట్టుకు రాఖీ కట్టి ప్రకృతికి మనకు సంబంధం ,మొక్కల గురించి అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను గ్రామ ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిజిఆర్ జిల్లా బాధ్యులు మామిడి శంకర్,జినుకల నాగార్జున,వరందాములు,సైదులు,గోవర్ధన్,శ్రీకాంత్, మహేష్,శ్రీను,నాగయ్య,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో కాటారం మొదటి స్థానంలో నిలవాలి

**-అధిక సభ్యత్వాలతో అధిక మెజారిటీతో గెలిపివ్వాలి**

**-కాటారం మండలకేంద్రంలో యూత్ కాంగ్రెస్ సభ్యత్వం ప్రారంభం**

కాటారం, ఆగష్టు 19, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా సోమవారం కాటారం మండలకేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ , యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్ష అభ్యర్థి చీమల సందీప్‌లు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో వారి ప్యానెల్ అభ్యర్థులను బరిలో నిలిపారన్నారు. కావున మండలంలోని ప్రతి గ్రామంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేసి అధిక మెజారిటీతో గెలుపొందేలా సభ్యత్వాలు నమోదు చేయాలని కోరారు. అలాగే మంథని నియోజకవర్గంలోనే కాటారం మండలం సభ్యత్వ నమోదులో మొదటి స్థానంలో నిలిచేలా ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జియ్యారి మల్లేష్, ఆత్మకూరి కుమార్, గద్దం కొమురయ్య, చిలువేరు రూపేష్, బొడ్డు రాజశేఖర్, జియ్యారి బాపు, సిరిసిల్ల సుమన్, బొడ్డు రామకృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## నేడు జిల్లాలో పర్యటించనున్న మంత్రులు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పలువురు మంత్రులు పర్యటించనున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం తెలిపారు. పర్యాటక అభివృద్ధి-అధ్యయనంలో భాగంగా నేడు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూర్య సీతక్క జిల్లాలో పర్యటంచనున్నట్లు తెలిపారు. ఉదయం 10గంటలకు రేగొండ మండలం కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శనం చేసుకొని ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. 11:15పాండువుల గుట్టను పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 1:15నిమిషాలకు గణపురం చెరువును సందర్శించడంతో పాటు 2:15నిమిషాలకు కోటగుళ్ల(దేవాలయ సుముదాయం)ను సందర్శిస్తారిని తెలిపారు. అనంతరం ములుగు జిల్లా పర్యటనలో పాల్గొనున్నట్లు తెలిపారు.

## నేడు కాటారంకు బంద్ పిలుపు..!

కాటారం, ఆగష్టు 19, ప్రభాతవార్త

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు, హిందు దేవాలయాలను ధ్వంసం చేస్తున్న నేపథ్యంలో నేడు కాటారం మండలం బంద్‌కు సహకరించాలని హిందుత్వ వాదులు సోమవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. కాటారం మండలకేంద్రంలోని వ్యాపార వాణిజ్య సముదాయాలు, హోటళ్లు, విద్యాసంస్థలు, మెడికల్ షాప్‌లు, తదితర పలు దుకాణాలు స్వచ్ఛంధంగా బంద్ పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## కెటిఆర్‌కు రాఖీ కట్టిన జక్కు శ్రీహర్షిణీ-రాకేష్

కాటారం, ఆగష్టు 19, ప్రభాతవార్త



రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే, తెలంగాణ మాజీ ఐటీ మంత్రి కేటిఆర్‌కు సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా తొలి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ సంస్కృతీలో అనుబంధాలకు ప్రథమ ప్రాధాన్యతనిచ్చారని అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల అనుబంధానికి రాఖీ పౌర్ణమి నిదర్శనమని వారన్నారు. రాఖీ పండుగ శుభసందర్భంగా తెలంగాణ, మంథని నియోజకవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా జంజ్యధారణ కార్యక్రమం

భూపాలపల్లి, ఆగస్టు19, ప్రభాతవార్త



భూపా లపల్లి పట్ట ణంలోని సుభాస్‌కాలనీ పద్మశాలీ పరపతి సంఘం ఆద్వ ర్యంలో రాఖీపౌర్ణమి, జంజ్య ధారణ కార్యక్రమంను ఘనంగా నిర్వహిం చుకున్నారు. సుభాస్ కాలనీ రామాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంకు సంఘం అద్యక్షుడు కొండ శ్రీనివాస్ అద్యక్షత వహించగా పలువురు హాజరై జంజ్యధారణ కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా మార్కండయ చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆలయ పూజారి దెబ్బుట వరప్రసాద్ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పద్మశాలీ కులస్తులు పవిత్ర జంజ్యధారణ వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి దుబాసి రాజయ్య, గౌరవ అద్యక్షులు గోరంటల విక్రమ్‌సేన, కార్యదర్శి చీకటి తిరుపతి, కౌట్ల అశోక్‌కుమార్, బూర్ల రమేష్, కోశాధికారి కూచన కిషన్‌ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

## ఆత్మీయ అనురాగాలకు ప్రతీక రక్షాబంధన్

**-మండలంలో ఘనంగా రాఖీ వేడుకలు**

చిట్యాల, ఆగష్టు 19, ప్రభాతవార్త :



అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతికగా నిలిచిన రక్షాబంధనన వేడుకలు మండలంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్నా చెల్లెళ్లు, అక్క తమ్ముళ్లు సుదూర ప్రాంతాల నుండి శ్రమకోర్చి రాఖీలు కట్టి తమ సోదరభావాన్ని చాటుకుని ఆనందోత్సహాలతో తేలియాడారు. ఆత్మీయ అనురాగాల మధ్య సాగిన రక్షాబంధన్ వేడుకలు ప్రతి కుటుంబంలో ఆకట్టుకున్నాయి. పండగ నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు మహిళలతో కిక్కిరిసిపోయాయి.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

మహాముత్తారం, ఆగష్టు 19, ప్రభాతవార్త



185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ శాతావాహన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మహాముత్తారం మండలం సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం కెమెరా సృష్టికర్త లూయిస్ జూకస్ మండే డాగూరే చిత్రపటానికి పూలమాల వేసి కెమెరాలకు పూజలు జరిపించారు. అనంతరం మిఠాయిలు పంచుకొని, ఫోటోగ్రఫీ గొప్పతనాన్ని అలాగే ఫోటో ఒక జ్ఞాపకం, తరాలు మారిన ఫోటో శాశ్వతము మనిషి అశాశ్వతము అని డాగూరే కృషి సేవలను స్మరించుకోవడం జరిగింది. అలాగే నిరుపేద వృద్ధుడు అయిన మల్లయ్యకి నూతన వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఎండి గులాం పాషా, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్, ప్రధానకార్యదర్శి బౌతు రాజ్‌కుమార్, కోశాధికారి మహమ్మద్ సాజు, ఎండి మహబూబ్ పాషా, గజ్జల నరేష్, తాళ్లపల్లి నాగరాజు, బంధం శివకుమార్, మహిళ ఫోటోగ్రాఫర్ మహమ్మద్ అజిమ పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు

మొగుళ్లపల్లి, ఆగష్టు 19, ప్రభాతవార్త

మొగుళ్లపల్లి మండలకేంద్రంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను కొండా యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకొని వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొండా యువసేన మండల అధ్యక్షుడు వేముల కిరణ్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.



## రేగొండలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

రేగొండ, ఆగష్టు 19, ప్రభాతవార్త




సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, అప్యాయతలకు చిహ్నంగా నిలిచే రాఖీ పండుగను మండలంలో ప్రజలంతా సోమవారం ఆనందోత్సహాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో సోదరిమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి అప్యాయతను చాటారు. యువతులు, మహిళల సందడితో ఇండ్లలో పండుగ వాతావరణం నెలకొంది. అక్కచెల్లెలు వారి అన్న తమ్ముళ్లకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆడపడుచులకు అండగా, రక్షణగా ఉండాలని అన్న తమ్ముళ్లను కోరారు. మండలంలోని వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు తమ ఇండ్లలో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సందీప్ కుమార్‌కు మహిళా పోలీసులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో నుండి తర ప్రాంతాలకు వెళ్లేందుకు మహిళలు రేగొండ పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న బస్‌స్టాప్ సమీపంలో బస్సుల కోసం బారులు తీరారు. అక్కడే కొంతమంది వ్యాపారులు ఏర్పాటు చేసిన రాఖీ షాపులలో రాఖీలు కొనేందుకు మహిళలు ఉత్సాహం చూపారు.

## నువ్వు నన్ను పోషించు..నేను నిన్ను రక్షిస్తా

**-చెట్లకు రాఖీ కట్టి సందేశాన్నిచ్చినా చిన్నారి అనన్య యాదవ్**

రేగొండ, ఆగష్టు 19, ప్రభాతవార్త



సోదర భావాన్ని పెంపొందించే రాఖీ పండుగ రోజున తమకు రక్షణగా నిలువాలని సోదరులకు రాఖీ కట్టి దీవెనలు ఆశీర్వాదాలు తీసుకోవడం ఆనవాయితీ. కానీ మానవాళికి రక్షణగా నిలిచి ఆక్సీజన్ అందించే వృక్షాలను కాపాడాలని ఓచిన్నారి చెట్టుకు రాఖీ కట్టి తన సందేశాన్నిచ్చింది. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆక్సీజన్ ఎంతో అవసరం కానీ పెరుగుతున్న జనాలకు సరిపడు చెట్లు పెంచాలని ప్రభుత్వాలు ఎన్ని పథకాలు పెట్టిన కాస్త వెనుకంజలోనే ఉండడం ఒప్పుకోలేని నిజం. ఈతరుణంలో చిన్నారి అనన్య యాదవ్ చెట్టుకు రాఖీ కట్టి భవిష్యత్ తరాలకు చెట్లు ఎంత ఉపయోగకరంగా ఉంటాయో వాటి రక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని మౌనంగా ఇచ్చిన సందేశం ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసింది.

## మహాముత్తారంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

మహాముత్తారం, ఆగష్టు 19, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలో సోమవారం ఘనంగా రక్షాబంధన్ వేడుకలను మండల ప్రజలు నిర్వహించుకున్నారు. అన్న చెల్లెఇ, అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి అని పలువురు తెలియజేశారు. మడంలంలో ప్రతి ఇంట తమ ఆడపడుచులతో సోదరులకు సోదరిమణులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## గోర్ బంజారా రాష్ట్ర స్థాయి తీజ్ ఉత్సవాలు

ప్రభాతవార్త- బాలసముద్రం:



గ్రేటర్ వరంగల్‌లో గోర్ బంజారా కుటుంబం ఒకే వేదికపై మన సంస్కృతి సంప్రదాయాలను విశ్వవ్యాప్తిచేస్తూ రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయిలో గోర్ బంజారా పవిత్ర పండుగ అయినా తీజ్ ఉత్సవాలకు గుర్తింపు వచ్చేలా ఉమ్మడి ఐక్యతతో హనుమకొండ గిరిజన భవన్‌లో జరుగునని గోర్ బంజారా తీజ్ ఉత్సవ కమిటీ ఒక ప్రకటణలో తెలియజేసింది. ఈ నెల 20-08-2024 మంగళవారం రోజు గోదమ నాన పెట్టుట నుండి 29-08-2024 రోజున తీజ్ నిమజ్జనం కార్యక్రమం వరకు ఉత్సవాలు జరగనున్నాయిన గోర్ బంజారా తీజ్ ఉత్సవ కమిటీ తెలియజేసింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి గోర్ బంజారా ఉద్యోగ, రాజకీయ, వ్యాపార, సాంస్కృతిక కుటుంబ సభ్యులు హాజరు అవుతున్నారు. కావున ఇదే ఆహ్వానంగా భావించి హాజరుఅవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులలో నమ్మకం కల్పించాల్సిన బాధ్యత విశ్వవిద్యాలయాలదే

**-ప్రొ. ఆచార్య బి.రాజశేఖర్**

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 19 ప్రభాతవార్త :



విద్యార్థులలో నమ్మకం కల్పించాల్సిన బాధ్యత విశ్వవిద్యాలయాలపై ఉందని హైదరాబాద్ యూనివర్శిటీ ప్రొ.వైస్‌ఛాన్సలర్, సీనియర్ మేనేజ్మెంట్ ఆచార్యులు ఆచార్య బి.రాజశేఖర్ అన్నారు. కేయూ 48వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో రిజిస్ట్రార్ ఆచార్యపి.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విస్తృత ఉపన్యాస కార్యక్రమంలో ప్రధాన వక్తగా హాజరైన న్యాక్ అక్రిడిషన్, ర్యాంకింగ్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ అనే అంశంపై భోధనా, బోధనేతర ఉద్యోగులు, పరిశోధకుఉల, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థుల కళాశాల ఎంపిక ప్రాంగణ నియామకాలు, మౌలిక వసతులను చూస్తున్నారనానరు. నైపుణ్యాలు పెరగడానికి విశ్వవిద్యాలయాలు కృషిచేయాలని, పరిశ్రమలతో సంబంధ బాంధవ్యాలు కొనసాగించాలన్నారు. ఫలితాలు ఎక్కువశాతం ఉన్న జాతీయ స్థాయి పరీక్షలలో ఉత్తీర్ణత తక్కువగా ఉందన్నారు. కెరీర్ కౌన్సిలింగ్ పెరగాలన్నారు. నాణ్యమైన విద్యకోసం ప్రైవేటు కళాశాలవైపు మరలుతున్నారని, విద్యావ్యవస్థలో గత 30సంవత్సరాలలో విస్తృత మార్పులు వచ్చాయని, వాటిని యూనివర్శిటీలు అవోపాసన చేసుకోవాలన్నారు. జాతీయస్థాయి సంస్థల ర్యాంకింగ్‌లో వందలోపు ఉండలేకపోవడం శోచనీయం అన్నారు. పాలకమండలి సభ్యులు ఇతర అధ్యాపకులు బోధనేతర సిబ్బంది తదితరులు మాట్లాడారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి గత 48సంవత్సరాలలో విశ్వవిద్యాలయం చేరుకున్న విజయాలు, విశ్వవిద్యాలయ అభివృద్ధి వివరించారు. పాలకమండలి సభ్యులు, ఆచార్య బి.సురేష్‌లాల్, డాక్టర్ ఎన్.సుదర్శన్, డాక్టర్ ఎం.నవీన్, డా.చిర్రరాజు, డా.రమ, డా.సుకుమారి పాల్గొన్నారు. నాలుగు వారాల శిక్షణలో బోధనేతర ఉద్యోగులు సందేశాత్మక అంశాలతో పోస్టర్ ప్రజంట్ చేశారు. కార్యక్రమంలో పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, పీఆర్వో డా.పృథ్వీరాజ్ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఆచార్య రాజశేఖర్‌ను శాలువా, జ్ఞాపిక బోకేతో సన్మానించారు.

## కేయూలో ఘనంగా మంత్రి కొండాసురేఖ జన్మదిన వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 19 ప్రభాతవార్త :

కేయూ మొదటిగేటు వద్ద పార్ట్‌టైం లెక్చరర్ సోల్తికిరణ్‌గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి కొండాసురేఖ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలకోసం కష్టపడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే కొండా దంపతులు మంత్రి సురేఖ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉంటూ ఇంకా ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. అలాగే యూనివర్శిటీ అభివృద్ధికి కృషిచేయాలన్నారు. అదేవిధంగా కేయూ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా యూనివర్శిటీ అధికారులకు బోధన బోధనేతర సిబ్బంది, వివిధ ఉద్యోగ విద్యార్థిసంఘాలకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకులు కందుల శ్రీకాంత్, శ్రీలత, విప్లవ్, శాంసన్, కుమార్, అరుణ్, రాహుల్, గౌతమ్, జలంధర్, రాకేష్, సింహాద్రి, ప్రకాష్; వినయ్, సాయి, ప్రశాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ నగరంలో కూడా హైడ్రాలాంటి ఏజెన్సీ ఏర్పాటు చేయాలి

**-ప్రజావేదిక చైర్మన్ డా.తిరునాహరి శేషు**

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 19 ప్రభాతవార్త :



వరంగల్ మహానగరంలోని ఆక్రమణలను తొలగించడానికి ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన హైడ్రా లాంటి ఒక స్వతంత్ర ఏజెన్సీని ఏర్పాటు చేయాలని ప్రనజావేదిక రాష్ట్ర చైర్మన్ డా.తిరునాహరి శేషు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞపినతచేశారు. తేలికపాటి వర్షానికి కూడా నగరంలోని లోతట్టు ప్రాంతాలు కాలనీలు వరద నీటితో మునిగిపోతున్నాయని, నగరంలో ఆక్రమణలను తొలగించడానికి ఉల్లంఘనలపై చర్యలు చేపట్టేందుకు ఆస్తుల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వరంగల్ నగరంలో కూడా హైడ్రా లాంటి స్వతంత్ర ఏజెన్సీ ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో హైడ్రాకు 200కోట్ల రూపాయలు కేటాయించిన విధంగానే వరంగల్ నగర అభివృద్ధికి కూడా సీఎం ప్రత్యేక సహాయ నిధి కింద 500కోట్ల రూపాయలు కేటాయించాలని విజ్ఞప్తిచేశారు.

## కలకత్తాలో జరిగిన సంఘటన దుర్మార్గమైన చర్య

**-వారిని బహిరంగంగా ఉరి తియ్యాలి**

**-రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కార్యనిర్వహణ అధ్యక్షులు వెంకన్న**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:




మండల కేంద్రంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కార్య నిర్వహణ అధ్యక్షులు సాతూరి వెంకన్న మాదిగ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కలకత్తాలో జరిగిన సంఘటన డాక్టర్ మహిళా పట్ల జరిగిన దుర్మార్గమైన చర్యల బాధాకరమని అన్నారు. పశ్చిమబెంగాల్‌లోని రాజధాని కలకత్తాలో పీజీ మహిళా డాక్టర్‌పై అత్యాచారం చచేసి హత్య చేసిన సంఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయని, దేశంలో ప్రజల ప్రాణాలు కాపాడే వారికే రక్షణ కరువైందని, ద్రోహులను అరెస్టు చేసి పబ్లిక్ రంగ ప్రదేశాలలో ఉరితీయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తూముల రాజు కుమార్, సాతూరి రాజమౌళి, సాతురి సదయ్య, కాడారి బాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాట బోగస్...!

**-రైతులను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్**

**-మాజీ మార్కెట్ చైర్మనళ్ బండి సారంగపాణి**

పరకాల, ఆగస్టు 18, ప్రభాతవార్త



రుణమాఫీ పేరట రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో సంగం మంది రైతులకు కూడా ఈ ప్రభుత్వం రుణమాఫీ చేయలేదని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి రైతులందరికీ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పారన్నారు. ఎన్నికల్లో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాటిచ్చి గట్టెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ హామీలు మరిచి రైతులను మోసం చేసిందన్నారు.మొదటి డిసెంబర్ 9న అన్న రేవంత్‌రెడ్డి మాట మార్చి వంద రోజులు అన్నాడని, అటు తర్వాత ఆగస్టు 15 పేరుతో ఏ జిల్లాకు వెళితే ఆ జిల్లాలో ఉన్న ప్రసిద్ధ దేవుళ్ళపై ప్రమాణాలు చేసి కాలయాపన చేశాడన్నారు. తీరా ఆగస్టు 15 గడిచిన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ కాలేదని ఆరోపించారు. దేవుల్లపై ఒట్టు వేస్తూ మరి ఇప్పటికి మూడు సార్లు రైతులను రేవంత్‌రెడ్డి మోసం చేశాడన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా, ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన రైతులందరికీ రునమాఫీ కాకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




## ఘనంగా కొండా సురేఖ జన్మదిన వేడుకలు

శాయంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మాత్యులు కొండా సురేఖ 59వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని చౌరస్తాలో మాజీ ఎంపిటిసి వినుకొండ శంకరాచారి ఆధ్వర్యంలో గనంగా నిర్వహించారు. మాజీ ఎంపిటిసి చింతల భాస్కర్ కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వినుకొండ శంకరాచారి మాట్లాడుతూ కొండా దంపతులకు శాయంపేట మండలానికి విడదీయరాని అనుబంధం ఉన్నదని గుర్తు చేశారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే గొప్ప నాయకులని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఎంజెపి పాఠశాలకు కొండ సురేఖ మామమగారి పేరుతో భూమిని దారాదత్తం చేసినట్లు తెలిపారు వేల మంది విద్యార్థులు ఆ పాఠశాలలో చదువుతున్నారని అన్నారు. అంతేకాకుండా మండలంలోని అనేక గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణాలు మంచినీటి సౌకర్యాలు కల్పించిన ఘనత కొండ దంపతులకే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ ఎండి సాధిక్, మాజీ జడ్పిటిసి చల్లా చక్రపాణి, మాఫి ఎంపిటిసి బగ్గి రవి, మారపల్లి రవీందర్, చిందం రవి, బొల్లపల్లి సదానందం, దామెరకొండ కొమురయ్య, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:



ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కారం చూపాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 15 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో గణేష్, పరకాల ఆర్డీవో నారాయణ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సోదర సోదరీమణులకు ప్రేమకు ప్రతిరూపంగా నిలిచేది రాఖీ

ప్రభాతవార్త- బాలసముద్రం:



రాఖీ పండుగ సందర్భంగా మాజీ చీఫ్‌విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్‌కి బ్రహ్మకుమారీస్ సోదరీమణులు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి అద్దంపట్టే అపురుపమైన పండుగ రక్షబంధన్ అని అన్నారు. సోదరీ సోదరుల మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిభింబిస్తూ ప్రతి సంవత్సరం శ్రావణ పూర్ణిమ నాడు సంతోషంగా జరుపుకునే రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని తోబుట్టువుల బంధాన్ని పరిపుష్టం చేసి ఈ పండుగ గొప్పతనాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

# సామాజిక సేవలో స్వచ్ఛంద సంస్థలు ముందుండాలి

యువత తమ కాళ్లమీద నిలబడేలా

ప్రణాళికలు రూపొందించుకోవాలి

జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవ

సమావేశంలో డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

**ములుగు, ఆగస్టు 19, ప్రభాతవార్త :** సామాజిక సేవలో స్వచ్ఛంద సంస్థలు ముందుండి యువత, మహిళలకు స్వయం ఉపాధి పొందేలా కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి నాయకులు డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని బారాస నాయకులు భూక్య జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువత, మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి వారిని స్వశక్తితో ఎదిగేలా శిక్షన ఇచ్చి స్వయం ఉపాధి పొందేలా చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై స్పందించి, పరిష్కరించాలన్నారు. ట్రస్ట్ ద్వారా సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టి కుల, మతాలు, పార్టీలకతీతంగా ప్రజలకు సేవలందించాలని కోరారు. రాబోయే కాలంలో చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అంతకు ముందు ఆర్టీసీ బస్టాండ్ వద్ద డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వికలాంగుడైన బాలురకు ట్రై మోటార్ సైకిల్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారాస రాష్ట్ర నాయకులు ఏనుగు రాకేశ్ రెడ్డి, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్, ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. కాగా భూక్య జంపన్న పెద్ద మనసును ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అభినందించారు.



**గట్టమ్మ ఆలయ సందర్శన...**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని గట్టమ్మ ఆలయం వద్ద అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారాస నాయకులు, ఆదివాసీ నాయకపోడ్ పూజారులు వారి సంస్కృతి, సాంప్రదాయాలతో ఘన స్వాగతం పలికారు.

# ములుగు వార్త

## జీవో నెం.29 ని రద్దు చేయాలి

డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

స్థానిక సంస్థల్లో బీసీలకు 42

శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**ములుగు, ఆగస్టు 19, ప్రభాతవార్త :** గ్రూప్ 1 మెయిన్స్ అభ్యర్థులకు తీరని అన్యాయం చేసే జీవో నెంబర్ 29ని తక్షణమే రద్దు చేయాలని, నిరుద్యోగులకు న్యాయం చేయాలని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రూప్ 1 ఓపెన్ కేటగిరి పోస్టులకు 1:50 నిష్పత్తి ఎంపిక అభ్యర్థుల జాబితాలో ఎంతమంది బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగుల వర్గాలకు చెందిన వారు ఉన్నారో ప్రభుత్వం బయట పెట్టాలని కోరారు. గ్రూప్ 1 ఓపెన్ కేటగిరి పోస్టులకు రిజర్వేషన్ పాటించకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 55 నిబంధనల మేరకు అభ్యర్థులను ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టో లో పొందుపరిచిన కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని తెలిపారు. జీవో నెంబర్ 46 అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పసర రాంపూర్ రామాలయం సింహద్వారం ప్రతిష్ఠ

*గోవిందరావుపేట, ప్రభాతవార్త :*



మండలంలోని పసర, 163వ జాతీయ రహదారి ప్రక్కన ఉన్న రాంపూర్ గ్రామంలో సోమవారం ఉదయం అభ్యుదయ కాలనీలో రామాలయ నిర్మాణ ప్రారంభానికి సింహద్వార ప్రతిష్ఠ పూజలు నిర్వహించి గర్భగుడి దర్వాజను, డింగిరి రంగాచార్యులు, ఉపేంద్రచారి పూజారుల, మేళతాళాలు మంత్రోచ్ఛరణల నడుమ ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేపట్టారు. రామాలయం రాంపూర్ గ్రామ రామాలయంగా ఎల్లప్పుడు పూజా కార్యక్రమాలు ,నిర్వహించుటకు రాంపూర్‌లోని అన్ని ప్రాంతాల వారికి అన్ని రకముల స్వేచ్ఛ ఉంటుందని, అందరం ఏకాభిప్రాయంతో తీర్మానం చేశామని తెలిపారు. అదేవిధంగా రామాలయం 2019లో డిసెంబర్ 6వ తారీకున శంకుస్థాపన చేశారని మొట్టమొదట ఈ గుడి నిర్మాణానికి మా కాలనీవాసుల అభ్యర్థనను పైడాకుల అశోక్ ఏకకాలంలో పెద్ద మొత్తంలో చేసిన ఆర్థిక సహాయంతో గర్భగుడి, మండపము స్లాబులు, మరియు గుడి ప్రహరి నీ మా అందరి ఐక్య కృషితో పూర్తి చేయించామని, ఈ సందర్భంగా వారు గుర్తుచేసుకున్నారు. ఆర్థిక పరిస్థితులు సరిపోక ఈ గుడి తాత్కాలికంగా పనులు నిలపవలసి వచ్చిందని ఇప్పుడు పెద్ద మొత్తంగా సహాయం చేసే దాతలు సామ రవణమ్మ - అయిల్ రెడ్డి దంపతులు ముందుకు రావడం వలన తిరిగి ఈ గుడి పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టుకుందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పన్నాల ఎల్లారెడ్డి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కొట్టగడ్డ సతీష్ బాబు, ఈదునూరి వెంకట్ పాపిరెడ్డి, సిగ్గోజు రవీంద్రచారి, ఏనుగు రవీందర్ రెడ్డి, మద్ది అనంతరెడ్డి, పల్లపు కుమారి, సిదిగేని లక్ష్మీ, చందూలాల్, భూక్యా సుమలత, మిర్యాల యాదగిరిరెడ్డి, కొండి మహేందర్ అభ్యుదయ కాలనీ గుడి వర్కింగ్ కమిటీటీ చెరుకుల సురేష్, గవన్న సుధాకర్ రెడ్డి, వణుకూరి నరేష్, భాషబోయిన సురేష్, దాసరి అశోక్, పసర రాంపూర్, అభ్యుదయ కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సోదర ప్రేమకు చిహ్నం రక్షాబంధన్

*గోవిందరావుపేట, ప్రభాతవార్త :*



మండలంలో అన్ని గ్రామాలలో సోమవారం రాఖీ పండుగను అన్నా చెల్లెలు తమ్ముడు అక్కలు రాఖీలు కడుతూ రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. రాఖీ పండుగ అనగానే మనకు అక్క తమ్ముళ్ల అన్న చెల్లెలు గుర్తుకు వస్తారు. అన్న ఎంత దూరంలో ఉన్నా చెల్లెలు అన్న దగ్గరకు వెళ్లి రాఖీ రోజు చెయ్యి మనికట్టుకు రాఖీని కడతారు. అన్న చెల్లెళ్లతో పాటు అక్క తమ్ముళ్ల సోదర ప్రేమ తాజాగా రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు సైతం ఘనంగా రాఖీ పండుగను, ఘనంగా జరుపుకున్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉత్సవాలు నిర్వహించాలి

*నార్స్‌పల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త*



పండుగలకు, పెండ్లిళ్లకు, ఇతర ఉత్సవాలకు డిజెలను ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహించే డిజెలపై చట్టపరమైన చర్యలు డిజె ఆపరేటర్లు మరియు ఉత్సవాల నిర్వాహకులపై చేపడతామని నార్సంపల్లి ఎస్సై క్రాంతి కుమార్ హెచ్చరించారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో డిజె ఆపరేటర్లతో ధ్వని కాలుష్యం వ్యాపించడంపట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్ధరాత్రి వరకూ డిజెలను మోగిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగించిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.నియమిత సమయంలోపు ఉత్సవాలను ముగించుకుని శాంతియుతంగా ఉండాలని తెలిపారు.నియమాలను అతిక్రమిస్తే డిజెలను సీజ్ చేస్తామని అన్నారు.

## భక్తిశ్రద్ధలతో జంధ్యాల పౌర్ణమి వేడుకలు

*నార్స్‌పల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త*



శ్రావణమాసం పౌర్ణమి రోజును రక్షబంధనం మరియు జంధ్యాల పౌర్ణమిగా కూడా వ్యవహరిస్తా _రు.పద్మశాలీలు నూలు పుట్టినరోజుగా భావించే జంజముల పున్నమి సందర్భంగా మండలంలోని మాంధ్ర గ్రామంలో నెలవైఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో , నూతనంగా నిర్మాణం అవుతున్న మద్దెలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజాభిషేకములు అర్చకులు ఉత్తరపల్లి నరసింహా చార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సామూహికంగా ప్రత్యేక పూజలు నిర్వహించి గాయత్రి మంత్రాన్ని జపిస్తూ జంజములు మార్చుకున్నారు.కార్యక్రమంలో డా॥వనం యాదగిరి, స్వామి, పున్న వాసుదేవులు, మిర్యాల వెంకటేశం, దానయ్య, నర్సింహ్మ, ఇంజమూరి రామలింగం,యాదగిరి, వనం లక్ష్మయ్య, ఈపూరి నాగయ్య, పోచం మల్లయ్య,లింగస్వామి, వనం నాగార్జున, పున్న దశరథ, పద్మశాలీలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.

## బేరి యాదమ్మ పార్థీవదేహానికి నివాళులు

*మునుగోడు,19ఆగస్టు,ప్రభాతవార్త:*

జాతీయ మాల మహానాడు మాజీ మునుగోడు మండల అధ్యక్షుడు, ప్రజా నేత్రం పత్రిక సంపాదకులు బేరి లింగస్వామి మాతృమూర్తి బేరి యాదమ్మ ఆదివారం మృతి చెందారు.సోమవారం మాల మహానాడు నాయకులు ,ప్రజా సంఘాల నాయకులు, మునుగోడు మండల జర్నలిస్టులు యాదమ్మ పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ స్టీరింగ్ కమిటి సభ్యులు గోలి సైదులు,రాష్ట్ర కార్యదర్శి తెలగమల్ల యాదగిరి, నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లం బాల శివరాజు,మండల అధ్యక్షుడు చలిచిమల యాదగిరి, నాయకులు పెరుమాళ్ల ప్రమోద్‌కుమార్,రెడ్డిమల్ల యాదగిరి ఉన్నారు.



# నిర్ధిష్ట గడువులోగా ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులను పరిష్కరించండి

**ఎం ఏ మంరియు యుడి ప్రిన్సిపల్ సెక్రెటంరీ దాన కిషోర్**

**సిడిఎంఏతో కలిసి రాష్ట్ర వ్యాప్త ఆదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్‌లతో వీడియో కాన్ఫరెన్స్**

**బల్దియా ప్రధాన కార్యాలయం నుండి హాజరైన కమిషనర్**

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ఆగస్టు 19, ప్రభాతవార్త :*

నిర్దిష్ట గడువులోగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ దాన కిషోర్ అన్నారు. సోమవారం ఆయన సిడిఎంఏవిపి గౌతమ్‌తో కలిసి హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా అదనపు కలెక్టర్లు, మునిసిపల్ కమిషనర్లు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎల్ఆర్ఎస్, స్వయం సహాయక మహిళా బృందాల బ్యాంక్ లింక్ కేజ్‌లో పురోగతి, మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం, వీధి కుక్కలవల్ల జరిగే ముప్పు తదితర అంశాలపై సమీక్షించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కమిషనర్ డా॥ అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎల్ఆర్ఎస్ నిర్వహణ విధానం గురించి వివరిస్తూ ఎల్1 ఎల్2 ఎల్3 లాగిన్‌లను రెవన్యూ టౌన్ ప్లానింగ్ ఇరిగేషన్ విభాగాల సిబ్బందికి అందించామని ఇట్టి విభాగాల సమన్వయంతో ఎల్ఆర్ఎస్ పరిధిలో ఉన్న భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి స్వీకరించిన దరఖాస్తులను నిబంధనల మేరకు ఉన్నాయో నిర్ధారణ జరిపి ఎల్ 2 లెవల్‌కు పంపిచడం జరుగుతుందని ఎల్ 3 లెవల్‌లోకమిషనర్ ఆమోదిస్తారని బడా భవనాలు పెద్దనిర్మాణాలు ఐతు ఎల్ 4 స్థాయిలో గుర్తిస్తారని జీహెచ్ఎంసి వంటి మెట్రోపాలిటన్ నగరాల్లో సదరు కమిషనర్‌కు జిల్లా స్థాయిలో కలెక్టర్‌లు ఆమోస్తారని అన్నారు. ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కలిగించాడానికి సిబ్బందికి శిక్షణ అందించమని వెంటనే క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ మొదలు పెట్టాలని నవంబర్ వరకు రెగ్యులరైజేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని అన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిడబ్ల్యుఎంసికి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని, బ్లాక్ ప్లాంటేషన్‌ను పట్టణ ప్రకృతి వనాలు పార్క్‌లు ప్రభుత్వ స్థలాల్లో చేపట్టి పెద్దయెత్తున మొక్కలు నాటాలని ప్రధానం స్ట్రెచ్‌లో మిగతా ప్రాంతాల్లో ప్లాంటేషన్ చేప్టాలని పట్టణ ప్రకృతి వనాలు పార్క్‌లు ప్రభుత్వ





స్థలాల్లో చేపట్టి పెద్దయెత్తున మొక్కలు నాటాలని ప్రధానం స్ట్రెచ్‌లో మిగా ప్రాంతాల్లో ప్లాంటేషన్ చేపట్టాలని ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఆదేశించారు. అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌లు (ఏబిసిలు) ఏర్పాటు చేసుకొని వీధి కుక్కల సంతతిని నియంత్రించాలని పట్టుకున్న వీధి కుక్కలను స్టెరిలైజేషన్ ఆపరేషన్ చేసి ఒక వేళ అలాంటి కుక్కలు కరచిన రేబిస్ వ్యాధి రాకుండా ఆంటీ రేబిస్ వ్యాక్సిన్‌లు ఇవ్వాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ అన్నారు. ప్రతి మునిసిపాలిటీలో డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్‌తో పాటు కంపోస్టింగ్ యూనిట్ ఉండాలని నగరంలో ఉన్న కంపోస్టింగ్ యూనిట్ స్థాయి పెంచి పెద్ద ఎత్తున కంపోస్టింగ్ ఎరువు తయారయ్యేల చర్యలు చేపట్టడంతోపాటు కొత్తగా కంపోస్టు యూనిట్‌లను గుర్తించి ఏర్పాటు చేయడంతో పాటు కొత్తగాకొపోస్టు యూనిట్‌లను గుర్తించి ఏర్పాటు చేయడంతో పాటు డ్రై రిసోర్సు కలెక్షన్‌లో పురోగతి ఉండాలని దానా కిషోర్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాకడే మాట్లాడుతూ 3 విభాగాలను సమన్వయ పరుస్తూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలనకు 12 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని సర్వే నంబర్‌ల వారిగా దరఖాస్తుల పరిశీలన చెపడతామని తెలిపారు. బల్దియా పరిధికి సంబంధించిన 11 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగాఇప్పటివరకు బ్లాక్ ప్లాంటేషన్ హోం స్టెడ్ ప్లాంటేషన్ కలిపి 8 లక్షల మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. గ్రేటర్ వరంగల్ లో ప్రస్తుతం ఒక ఏబిసి కేంనరదం అందుబాటులో ఉందని ఇక్కడ ప్రతి నిత్యం 25-30 వీధి కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్‌లు జరుగుతున్నాయని 20 రోజుల్లో పూర్తి చేసి ఆపరేషన్‌లు ప్రారంభిస్తామని తద్వారా ఆపరేషన్ల సంఖ్య 60-70కి పెరుగుతుందని అన్నారు. డివిజన్‌ల వారిగా ప్రత్యేక కార్యచరణ తయారు చేసి ప్రణాళిక బద్ధంగా వీధి కుక్కల నియంత్రణ చేపడతామని తెలిపారు. బయోమైనింగ్ ప్రక్రియలో భాగంగా నగరంలోని రాంపూర్ డంపింగ్ యార్డ్‌లో కొనసాగుతుందని 3 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల ప్రాసెసింగ్ లక్ష్యంకాగా ఇప్పటి వరకు దాదాపు 2 లక్షల 80 వేల మెట్రిక్ టన్నులు పూర్తి చేయడం జరిగిందని సుమారు 90 వేల మెట్రిక్ టన్నులు చేయాల్సి ఉందని వర్షాకాలం నేపదనయంలో బయో మైనింగ్ ప్రక్రియ నిలిపి వేయడం జరుగుతుందని రానున్న 3-4 నెలల్లో పూర్తి చేస్తామని కమీషనర్ తెలియజేశారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ల ఏర్పాటు గురించి కమిషనర్ తెలియజేస్తూ ఇప్పటికే నగరంలో హన్మకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం కేయు ఇంజనీరింగ్ కళాశాల ప్రాంతంలో ప్రారంభించడం జరిగిందని వారం లోగా 5 క్యాంటీన్‌లు ప్రారంభించ నున్నట్లు కమిషనర్ తెలిపారు. జిడబ్ల్యు ఎంసి ఈ ఆర్థిక సంవత్సరం 108 కోట్లు రూపాయలు స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ రుణాల లక్ష్యం కాగా, ఇప్పటివరకు 47 కోట్ల రూపాయల రుణం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిపి రవీంద్ర సిఎంహెచ్ఓ డా. రాజేష్ హెచ్ఓ రమేష్ టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

---

# మంత్రి జన్మదినం కాంగ్రెస్ నేతల అత్యుత్సాహం





**పలువురు మహిళకు గాయాలు**

**వేడుకల్లో పాల్గొన్న పోలీస్ అధికారులు**

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ఆగస్టు 19, ప్రభాతవార్త :*

గ్రేటర్ వరంగల్ పరిధిలో మంత్రి కొండా సురేఖ జన్మదినాన్ని పురస్కరించుకొని కాశిబుగ్గలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల అత్యుత్సాహంతో వారు కాల్చిన బాంబులతో ప్రమాదవశాత్తు రాఖీ పౌర్ణమి పండుగకు అప్యాయంగా అన్నయ్యలకు రాఖీ కడదామని సంతోషంగా ఆయా ప్రాంతాల నుండి వచ్చిన పలువురు మహిళా సోదరీమణులు గాయాల పాలయ్యారు. సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నయ్యలకు రాఖీ కట్టేందుకు నిజామాబాద్ మెట్‌పల్లిలో ఉంటున్న ఇంజారపు యాదగిరి కూతురు హరిణి అలాగే హనుమకొండకు చెందిన మహిళ వరంగల్ నగరంలోని కాశిబుగ్గకు రావడం అక్కడే కాంగ్రెస్ నేత మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు నిర్వహించి అన్నదానం



చేయడంతోపాటు కార్యకర్తలు బాంబులు పెద్ద ఎత్తున కాల్చడంతో ఇద్దరు మహిళలు స్వల్పంగా గాయపడ్డారు. ఓ మహిళకు కాలు కాలిపోయింది. సంఘటన జరిగినప్పుడు వేడుకల్లో ముఖ్య నేతలతో కలిసి ముఖ్య అతిథులుగా పోలీస్ అధికారులు కూడా పాల్గొనడం ఓ విశేషం. కనీసం రహదారి వెంట పాదచారులు వాహనదారులు వెళ్తున్నారని గమనించకపోగా బాణాసంచా పేలుస్తున్నామని భావనే తప్ప పండగ పూట ఎదుటివారికి గాయాలు అవుతాయని జరగరాని ప్రమాదం జరిగితే ఎలా అనే ఆలోచన చేయకపోవడం విచారకరమని ఇలాంటి వేడుకల్లో పోలీస్ అధికారులు కూడా భాగస్వాములు కావడం ఏంటని ప్రజలు విమర్శిస్తున్నారు.

---

# కన్నుల పండువగా కళ్యాణోత్సవం

*నార్కట్‌పల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త*



పౌర్ణమి తిధిని పురస్కరించుకుని ప్రసిద్ధ హరిహర క్షేత్రంగా విరాజిల్లుతున్న మండలంలోని గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో స్వామి అమ్మవార్ల మాసకళ్యాణోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి కళ్యాణ కైంకర్యాలను వివరిస్తూ ఆచరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వినియోగం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి , అధికారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

*చిట్యాల, ఆగస్టు 19, ప్రభాతవార్త:*

185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను స్థానిక కనుకదుర్గ దేవాలయ సెంటర్‌లో చిట్యాల మండలం ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్ర పటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల అధ్యక్షుడు దేవనబోయిన సైదులు, జిల్లా గౌరవ సలహా దారులు ఏళ్ల బయ్యన్న, ఆవుల ఆనంద్, కురాకుల సుదీర్, చొప్పరి లింగస్వామి, గాలి యాదగిరి, మెండే నర్సింహ, గంజి వేణు, ఎద్దు శేఖర్, చిరబోయిన రవి, పంగరెక్క ప్రణయ్ తదితరులున్నారు.

---

# ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాల, ఆగస్టు 19, ప్రభాతవార్త:*

చిట్యాల మున్సిపాలిటీలోని రెండవ వార్డుకు చెందిన బిక్కుమియా కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆర్థికంగా అనారోగ్యంతో ఇబ్బంది లకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రెండవ వార్డు ఇంచార్జి కోనేటి ఎల్లయ్య రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆగు అశోక్, రావుల వెంకన్న, ఇరిగదిండ్ల గణేష్, జిట్ట శేఖర్, మాదగోని నాగరాజు, కోనేటి శ్రీను, మేకల బిక్షం, అయితగోని సత్యనారాయణ, పల్లెమోని చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆడబిడ్డల రక్షణకు ప్రతీక రాఖీ

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

**- కలెక్టరేట్‌లో ఆహ్లాదంగా రక్షాబంధన్ వేడుకలు**

*ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :*

ఆడబిడ్డల రక్షణకు ప్రతీకగా నిలిచే పండుగ రాఖీపండుగ అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. సోమవారం జిల్లాలోని కలెక్టరేట్‌లో మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో నిర్వహిస్తున్న బాలసదనం ఆశ్రమంలోని చిన్నారులతో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా రక్షాబంధన్ వేడుకలను ఆహ్లాదంగా జరుపుకున్నారు.



ఈసందర్భాన్ని పురస్కరించుకుని పిల్లలు బేటీ బచావో.. బేటీ పడావో అనే నినాదంతో రాఖీలను కట్టారు. అదేవిధంగా బాలసదనం చిన్నారులను ఆప్యాయంగా పలకరించి పిల్లలతో ఎంతో ఉత్సాహంగా గడిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోదర సోదరీమణులకు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతీ ఆడబిడ్డకు రక్షణగా ఉండటం మన బాధ్యతను గుర్తుచేస్తుందని పేర్కొన్నారు. ఈసందర్భంగా బాలసదనం చిన్నారులు అందరికి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం బాలసదనం చిన్నారులు జిల్లా అధికారులకు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, జిల్లా సంక్షేమ అధికారిణి జె.జయంతి, జిల్లా బాల పరిరక్షణ అధికారి ఎల్.రవికాంత్, బాలసదనం సూపరింటెండెంట్ వేరొనిక, వివిధ శాఖల జిల్లా అధికారులు, హోం సిబ్బంది, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం



## రుణమాఫీ వినతులపై మండలాలకు అధికారుల నియామకం

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త :*

రైతులు రుణమాఫీపై వినతులు అందించేందుకు గాను ప్రతీ మండలంలో ఒక వ్యవసాయశాఖ అధికారిని నియమించినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆయా మండల అధికారుల పేర్లు, సెల్‌నెంబర్లు ఈవిధంగా ఉన్నాయి.

| మండలం | అధికారి పేరు | సెల్‌నెంబర్ |
|---|---|---|
| జనగామ | కరుణాకర్ | 7288894739 |
| బచ్చన్నపేట | విద్యాకర్‌రెడ్డి | 7288894741 |
| నర్మెట | సంతోషి | 7288894742 |
| తరిగొప్పుల | బీనా | 7288894737 |
| పాలకుర్తి | పరశురాం | 7288894732 |
| కొడకండ్ల | విజయ్‌రెడ్డి | 7288894737 |
| దేవరుప్పుల | సంతోష్ | 8096116885 |
| స్టేషన్‌ఘన్‌పూర్ | చంద్రన్‌కుమార్ | 7288894727 |
| చిల్పూర్ | వినయ్‌కుమార్ | 8247637915 |
| జఫర్‌గడ్ | శిరీష | 7993368101 |
| రఘునాథపల్లి | శ్రీనివాస్‌రెడ్డి | 7288894730 |
| లింగాలఘణపురం | వెంకటేశ్వర్లు | 7288894731 |

ఆయామండలాల్లో వ్యవసాయ శాఖ అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. జనగామ,రఘునాథపల్లి మండలాల్లో వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలోనూ మిగతా మండలాల్లో రైతు వేదికలోను అధికారులు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రతీ రైతు సమస్యను పరిష్కరించే వరకు రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందని రైతులు ఈ విషయమై సంబందిత అధికారులను మండలాల్లో కలిసి వినతులు అందించాల్సిందిగా తెలియచేశారు. అదేవిధంగా కెనరా బ్యాంక్ నవాబుపేట, జనగామ బ్రాంచ్‌లలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనగామ బ్రాంచ్‌లోను సాంకేతిక కారణాలతో రైతుల పేర్లు రుణమాఫీ లిస్టులో రానందున వారిపేర్లను ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని తెలిపారు.

## జిల్లాలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

*జనగామ టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా వ్యాప్తంగా అన్నాచెల్లెలు, అక్కా తమ్ముడు అనుబంధాలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. తోడబుట్టిన సోదరీమణులు మెట్టినింటినుంచి పుట్టింటి ఉండే అన్నా, తమ్ముడు వద్దకు ఎంతదూరమున్నా వారివద్దకు చేరుకొని ఆనందంగా వారి చేతికి కట్టే కంకణం వారికి రక్షగా నిలుస్తుంది. అంతేగాకుండా ఇద్దరి మధ్య అనుబంధాలు, అప్యాయతలను కూడా పెంపొందిస్తాయి. జిల్లాలోని అన్ని పట్టణాలు, మండలాలు, గ్రామాలలో రహదారులన్నీ మహిళలు, చిన్నారులతో సందడినెలకొన్నాయి. ఇంటింటా ఆడపడుచుల రాకతో ఆనందం వెల్లివిరిసింది. జిల్లావ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా నిర్వహించుకున్నారు.

## సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణ

*పాలకుర్తి, ఆగస్టు 19 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలోని రాఖీపౌర్ణమి సందర్భంగా సోమవారం తెల్లవారుజామున శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణను సోమేశ్వర భక్త బృందం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో సుఖ సంతోషాలతో మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి మాజీ దేవస్థాన చైర్మన్ మారం శ్రీనివాస్, తాళ్లపల్లి రత్నాకర్, బచ్చు వెంకటేశ్వర్‌రావు, గజ్జి సంతోష్; బోనగిరి సాగర్, మదంశెట్టిభాస్కర్, బుగ్గారపు నాగరాజు, చిలుకమారి సోమేశ్వర్, సంగి కృష్ణమూర్తి, వేణురావు, శ్రీనివాస్, సోమేశ్వర భక్తబృందం పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

*బచ్చన్నపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండల ఫోటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఘనంగా కెమెరా సృష్టికర్త లూయిస్ జాక్విస్‌మాండ్ డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూత్రమే రమేష్, మచ్చ సతీష్, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ రాపెల్లి శాంతయ్య, రాపెల్లి సదానందం, శివ, నరసింహులు, రాజు, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీవిభాగం జాయింట్ కన్వీనర్‌గా మిద్దెపాక సిద్దులు

*జనగామ టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త :*



కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ విభాగం జాయింట్ కన్వీనర్‌గా మిద్దెపాక సిద్దులును నియమిస్తూ రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు నగారిగారి ప్రీతం నియామక పత్రం అందచేశారు. ఈసందర్భంగా మిద్దెపాక సిద్దులు జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సిద్దులుకు కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ విభాగం జాయింట్ కన్వీనర్‌గా పదవి ఇచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం సిద్దులు మాట్లాడుతూ తనకు పదవి రావడానికి కృషిచేసిన జనగామ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగారగారి ప్రీతమ్, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో జనగామ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ మెరుగు బాలరాజ్‌గౌడ్, మల్లేశ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ

*దేవరుప్పుల, ఆగస్టు 19 ప్రభాతవార్త :*



రాఖీ పర్వదినాన్నిపురస్కరించుకుని సోమవారం దేవరుప్పుల మండలం చౌరస్తాలో రాఖీల దుకాణాల వద్ద మహిళలతో సందడి నెలకొంది. సోదరికి నాన్న తరువాత నాన్న గా అన్న నిలబడుతాడు.రాఖీ పర్వదినం సందర్భంగా దేవరుప్పుల రహదారులన్నీకూడా రద్దీగా మారాయి. ఈ ఏడాది రాఖీ ధరలు మాత్రం కొండెక్కాయని మహిళలు అంటున్నారు. ఒక్కో రాఖీ ధర వందనుంచి ఐదువందల వరకు ఉన్నాయని తెలిపారు. రాఖీ పర్వదినం సందర్భంగా మెట్టినుంచి సోదరి పుట్టింటికి వచ్చి తన సోదరునికి రాఖీ కట్టి స్వీట్లు తినిపిస్తుంది. దీంతో సోదరుడుతనకు తోచిన కానుకలను సోదరికి అందచేస్తాడు. కుటుంబం అంతా కలవడంతో పండుగ వాతావరణం ఏర్పడుతుంది.

## జనగామలో న్యాయవాదుల విధుల బహిష్కరణ

*జనగామ టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త :*



హైదరాబాద్ కూకట్‌పల్లి బార్ అసోసియేషన్‌లో న్యాయవాదిగా పనిచేస్తున్న పి.సంతోష్‌ను అకారణంగా బోరబండ పోలీసులు కొట్టి గాయపరిచినందుకు గాను సోమవారం జనగామ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. తెలంగాణ అడ్వకేట్స్ ఫెడరేషన్ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగాఈరోజు జనగామలో నల్లబ్యాడ్జీలు ధరించి విధులను బహిష్కరించారు. ఈసందర్భంగా కోర్టు ఎదుట న్యాయవాదులు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరిగాయని, అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్టు తీసుకరావాలని జనగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎలగందుల చంద్రరుణి డిమాండ్‌చేశారు. అదేవిధంగా బోరబండ ఇన్‌స్పెక్టర్ జమాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో న్యాయవాదుల సమస్యలపై చర్చించారు. న్యాయవాదులు ఎ.లక్ష్మణస్వామి, హరిప్రసాద్ యాదవ్,జాన్‌రెడ్డి, కర్రె ఎల్లారెడ్డి, పానుగంటి శ్రీనివాస్, నాగరాజు శర్మ, ఆలేటి సిద్దిరాములు, బీవీఎస్‌బీపీ వజ్జులు, రవీందర్, ఎన్‌బి. కిషన్‌గౌడ్, సురేష్; కోటాశంకర్, సురేష్; రాజశేఖర్, ఉమాపతి, కిరణ్, సత్తయ్య, అమృతరావు, స్వప్న, నర్సింగ, జి.రవి తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

*దేవరుప్పుల, ఆగస్టు 19 ప్రభాతవార్త :*



పాలకుర్తి నియోజకవర్గ అక్కాచెల్లెళ్లకు అన్నాతమ్ముళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తెలియచేశారు. సోమవారం రక్షాబంధన్ పండుగ సందర్భంగా అందరూ ఆనందంగా రక్షాబంధన్ వేడుకలను జరుపుకోవాలని సూచించారు. ఈసందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికి కూడా రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియచేశారు.

## రమేష్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు



**హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:**
ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవం సందర్భంగా రాష్ట్రప్రభుత్వం ఐఅండ్ఆర్ ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫి పోటీల్లో ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామానికి చెందిన కుడుతాల రమేష్‌కు రాష్ట్రస్థాయి మూడవ బహుమతిగా సోమవారం హైదరాబాద్‌లోని గ్రీన్ ప్రార్క్ హోటల్‌లో రమేష్‌కు ఈ అవార్డును రాష్ట్ర రెవిన్యూ సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్‌రెడ్డి, సమాచార శాఖ కమీషనర్ హనుమంతరావు చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## బాలికల సదనం సందర్శించిన కలెక్టర్



**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:**
రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం రోజున ప్రభుత్వ బాలికల సదానాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సందర్శించారు. ఈ సందర్భంగా బాలికలు కలెక్టర్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలందరికీ నోటు పుస్తకాలు, బ్లాంకెట్స్, ఫ్రూట్స్ పంపిణి చేశారు. అనంతరం సదనంలో విద్యార్థినీలకు అందిస్తున్న సేవలు, వసతి వివరాలు ప్రస్తుత ఆశ్రయం పొందుచున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెకెన్సీ ఉద్యోగుల వివరాలు నివేదిక రూపాంలో అందిస్తే ఔట్ సోర్సింగ్ ప్రతిపాదికన నియామకం చేపట్టాలని జిల్లా సంక్షేమ అధికారి, సూపరిండెంట్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బి.రాజమని, సూపరిండెంట్ ఎం.కళ్యాని, జిల్లా బాలల పరిరక్షణ ఇంచార్జి అధికారి ఎస్.ప్రవీణ్‌కుమార్, యూడిసి వి.వెంకట్‌రాం, సింధురాణి, డివి ఆక్ట్ కౌన్సిలర్ పావని, ఎం.మౌనిక, ఎ.సతీష్‌కుమార్, జి.సునీత, నగేష్, చైతన్య, సీత, శ్రీలత, గౌతమి, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా కాళోజికళాక్షేత్రాన్ని పూర్తిచేయాలి

**హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:**
కాళోజి కళాక్షేత్రం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను, నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులను కలెక్టర్ జిడబ్ల్యూఎంసి కమీషనర్ అశ్వినితానాజీ వాకడేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు జరుగుతున్న కాళోజి కళాక్షేత్రంలోని పెయింటింగ్స్, టైల్స్ ఏర్పాట్లు ఎలక్ట్రికల్, ప్లంబర్ ఆడిటోరియం, లాన్ తదితర పనులను కలెక్టర్ పరిశీలించి వాటికి సంబంధించిన పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ఎక్కువ మంది కూలీలను నియమించి పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ భీమ్రావు, కుడా పీవో అజిత్‌రెడ్డి, సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## నన్నపునేని నివాసంలో రాఖీ పౌర్ణమి సందడి

### రాఖీలు కట్టిన మహిళా సోదరిమణులు





**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :**
రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ నివాసంలో మహిళా సోదరీమణులు సందడి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం ఆడపడుచులు నన్నపునేని వరంగల్ తూర్పు నియోజకవర్గం ఆడపడుచులు నన్నపునేని నివాసానికి వెళ్లి రాఖీలు కట్టి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ వారికి పట్టు వస్త్రాలు బహుకరించి వారికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ అప్యాయంగా నన్నపునేని నరేందర్ నివాసంలో రాఖీ కట్టి రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపి నరేందర్ - వాణి దంపతులు కార్పొరేటర్ కల్పన నవీన్ దంపతులకు పట్టు వస్త్రాలు బహుకరించి రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

## సీఐని కలిసిన స్వైరో రాష్ట్ర కన్వీనర్



**హసన్ పర్తి, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
హసన్ పర్తి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా విధులు చేపట్టిన సిఐ చేరాలును సోమవారం స్వైరో రాష్ట్ర కన్వీనర్ చాతల్ల సదానందం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ చచేరాలు మాటాల్డఉతూ.. మండలంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువత చెడు మార్గంలో వెళ్లకుండా, మతున్త పదార్థాలకు బానిసలు కాకుండా, గంజాయి సరఫరా వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకొని, మండలంలో శాంతిభద్రతలను నెలకొల్పుతానని తెలిపారు. సిఐని కలిసిన వారిలో పెంబర్తి గ్రామ మాజీ సర్పంచ్ జోరిక పూల, మాజీ వార్డు మెంబర్ బలగాని రవీందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదవశత్తు వ్యక్తి మృతి

**హసన్ పర్తి, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
హసన్ పర్తి మండలంలోని జయగిరి గ్రామంలో తాటి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు పడి జనగాని సదానందం(55) అనే వ్యక్తి ఆదివారం మృతి చెందాడు. స్థానిక ఎస్సై దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం జయగిరి గ్రామానికి చెందిన జనగాని సదానందం గౌడ్ ఆదివారం ఉదయం 6 గంటలకు గ్రామంలోని చింతలపాని చంద్రారెడ్డి భూమిలో ఉన్న తాటి చెట్టు కొమ్మలు కోయుటకు వెళ్లాడు. ఆ క్రమంలో కొమ్మలు కొస్తూ, ప్రమాదవశాత్తు జారి పడిపోయినట్లు ఎస్సై తెలిపారు. సుమారు ఉదయం 8 గంటల సమయంలో మరో గౌడ్ తాళ్లపల్లి భీమయ్య చూసి విషయాన్ని వారి కుమారులకు తెలిపారు. విషయం తెలుసుకున్న సదానందం కుమారులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా మృతి చెందినట్లు గుర్తించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.




## బల్దియాలో ప్రజావాణి కార్యక్రమం

### ప్రజల నుండి వినతులు స్వీకరించిన అధికారులు



**బల్దియా ఆగష్టు 19, ప్రభాతవార్త :**
ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా 1. ఇంజనీరింగ్ ... 9, 2. హెల్త్ న సానిటేషన్... 04, 3. నరపాపరీన్ట టాక్స్ (రెవెన్యూ) ... 02, 4. టౌన్ ప్లానింగ్.. 18 మొత్తం : 33 గా అధికాకరులు వెల్లడించారు. ఇట్టి కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్ఈ రాజయ్య, డిసిపి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్ రవీందర్, డిఎఫ్ఓ శంకర్ లింగం, వెటర్నరీ వైద్యులు డా. గోపాల్‌రావు, టిఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత



**ఐనవోలు,ప్రభాతవార్త**
అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియాన్ని పట్టుకున్నట్లు ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ సోమవారం తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పంతిని గ్రామంలో గల శారద కోళ్ల ఫారంలో రేషన్ బియాన్ని నిల్వ చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ తనిఖీల్లో సుమారు 15 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని రెవిన్యూ అధికారులకు సమాచారం అందించి పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు.సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఈ తనిఖీల్లో కానిస్టేబుల్స్ మేర శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మృతదేహానికి నివాళులు

**హసన్ పర్తి, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
హసన్ పర్తి మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన ములకలపల్లి కుమారస్వామి రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బైరాన్ పల్లిలో కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేసిన మాజీ ఎంపీటీసీ ములకలపల్లి కుమారస్వామి మరణం తీవ్ర ద్రిగ్భాంతిని కలిగించిందని, స్థానిక ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు వారి కుటుంబానికి అండగా ఉంటాడని భరోసా ఇచ్చారు. నివాళులు అర్పించిన వారిలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆవుల పవన్ కళ్యాణ్, బండి చంటి రెడ్డి, కన్నబోయిన కుమార్, కన్నబోయిన రామకృష్ణ తదితరులు ఉన్నారు.



# రైతు రుణమాఫీపై మండల స్థాయిలో ప్రజావాణి

**-నేటి నుంచి 30వరకు నిర్వహణ**

**- మండల వ్యవసాయాధికారులకు దరఖాస్తులు ఇవ్వాలి**

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు19 - ప్రభాతవార్త:**

రైతు రుణమాఫీపై మండలాలస్థాయిలో ప్రజావాణిలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. ఈనెల 20 నుంచి 30వతేదీ వరకు ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం ఐదుగంటల వరకు రైతు వేదికల వద్ద ప్రజావాణి ఉంటుందన్నారు. దీనిలో 12-12-2018 నుంచి ఆగస్టు 15, 2024 వరకు బ్యాంకుల్లో రుణాలు తీసుకొని సాంకేతిక కారణాలతో మాఫీని కొల్పోయిన రైతులు తమ మండలాల్లోని వ్యవసాయ అధికారుల (ఏఓ)కు దరఖాస్తులు అందజేయాలన్నారు. అర్హులైన వారందరికీ రుణామాఫీ చేస్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతులు సమర్పించిన దరఖాస్తులను వ్యవసాయశాఖ పోర్టల్‌లో ఆన్‌లైన్ చేస్తామన్నారు.

| మండలం | వ్యవసాయాధికారి | కార్యక్రమ వేదిక | ఫోన్ నంబరు |
|---|---|---|---|
| అన్నపురెడ్డిపల్లి | జి.అనూష | రైతువేదిక (ఆర్‌వీ), అన్నపురెడ్డిపల్లి | 9553 699 735 |
| అశ్వారావుపేట | పి.శివరామ్‌ప్రసాద్ | ఆర్‌వీ. అశ్వారావుపేట | 7288 894 264 |
| చంద్రుగొండ | జి.వినయ్ | ఆర్‌వీ.చంద్రుగొండ | 7288 894 256 |
| దమ్మపేట | ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి | ఆర్‌వీ.మల్లారం | 7288 894 253 |
| ములకలపల్లి | బి.ఆరుణ్‌బాబు | ఆర్‌వీ.ములకలపల్లి | 7288 894254 |
| భద్రాచలం | సీహెచ్.అనిల్‌కుమార్ | ఆర్‌వీ.భద్రాచలం | 7095 094 399 |
| చర్ల | ఎండీ.ఆఫ్రీద్ | ఆర్‌వీ.చర్ల | 7288 894 264 |
| దుమ్ముగూడెం | కె.నవీన్‌కుమార్ | ఎంపీడీవో కార్యాలయం, లక్ష్మీనగరం | 7288 894 251 |
| చుంచుపల్లి | బి.రాజేశ్వరి | ఆర్‌వీ.చుంచుపల్లి | 7288 894 248 |
| జూలూరుపాడు | జి.దీపక్ ఆనంద్ | ఆర్‌వీ.పడమటి నర్సాపురం | 7288 894 234 |
| కొత్తగూడెం | ఏ.కరుణామయి | ఆర్‌వీ.కొత్తగూడెం | 7288 894 254 |
| లక్ష్మీదేవిపల్లి | పి.రాకేశ్ | ఆర్‌వీ.లక్ష్మీదేవిపల్లి | 9908 456 738 |
| పాల్వంచ | పి.శంభోశంకర్ | ఎంఏవో ఆఫీస్ | 7288 894 250 |
| సుజాతనగర్ | జి.నర్మద | ఆర్‌వీ.రాఘవాపురం | 7288 894 242 |
| ఆళ్ళపల్లి | కె.అనిల్‌కుమార్ | ఆర్‌వీ.ఆళ్ళపల్లి | 9701 633 566 |
| అశ్వపురం | డి.సాయి | ఆర్‌వీ.అశ్వపురం | 7288 894 258 |
| బూర్గంపాడు | ఆర్.శంకర్ | ఆర్‌వీ.బూర్గంపాడు | 7288 894 257 |
| గుండాల | సీహెచ్.వెంకటరమణ | ఆర్‌వీ.గుండాల | 7288 894 261 |
| కరకగూడెం | ఎన్ఎంసీ చటర్జీ | ఆర్‌వీ.కరకగూడెం | 9010 302 423 |
| మణుగూరు | కె.లక్ష్మన్‌రావు | ఆర్‌వీ.గుట్టమల్లారం | 9490 372 838 |
| పినపాక | ఈ.వెంకటేశ్వర్లు | ఆర్‌వీ.పినపాక | 7288 894 260 |
| టేకులపల్లి | ఎన్.అన్నపూర్ణ | ఎంఏఓ ఆఫీస్ | 7288 894 244 |
| ఇల్లెందు | పి.సతీష్ | ఎంఏవో ఆఫీస్ | 7288 894 243 |

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :**

మణుగూరు పట్టణంలో సోమవారం మండల ఫోటోవీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం పూలమార్కెట్ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించి అమ్మానాన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు రొట్టెలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు వన్నం కృష్ణమోహన్ మాట్లాడుతూ.. జీవితంలో ప్రతిక్ష ణాన్ని ఒక మదురజ్ఞాపకంగా చూపించగలిగేది ఒక్క ఫోటో మాత్రమేనని, గడిచిన కాలాన్ని కళ్ల ఎదుట నిలిపేది ఫోటో అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, కార్యదర్శి పుసులూరి శ్రీనివా స్, జిల్లా బాధ్యులు జేమ్స్ పాల్గొన్నారు.

**కరకగూడెం,ప్రభాతవార్త:**

పినపాక,కరకగూడెం మండలాల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 185 వ ప్రపంచ ఫోటో గ్రాఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కరకగూడెం మండలం లోని రాళ్లవాగు పెద్దమ్మతల్లి ఆలయం వద్ద ఫో టో గ్రాఫర్స్ మండల అద్యక్షులు సిరిశెట్టి కమ లాకర్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫోటో గ్రాపర్స్ అసోసియేషన్ జిల్లా అద్యక్షుడు కీసర సుదాకర్‌రెడ్డి రాష్ట్ర కార్యదర్శి గుణగంటి సారయ్యలు హాజరై ఫోటోగ్రాఫీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఫోటో గ్రాఫర్‌గా పనిచేస్తూ మృతి చెందిన ముంజాల ప్రవీణ్‌కుమార్ కుమార్తెల చదువుకోసం రాష్ట్ర అసోసియేషన్ ఆద్వర్యంలో 10వేల రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు.అనంతరం జిల్లా అద్యక్షుడు కీసర సుదాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం గుర్తింపు కార్డు మంజూరు చేసి అన్ని విదాలుగా ఆదుకోవాలన్నారు.



## ఆత్మీయ సత్కారం



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీలో వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎండీ.మదార్‌సాహెబ్ బదిలీపై శ్రీరామ్‌పూర్ ఏరియాకు వెళుతున్న సందర్భంగా సోమవారం సంతోష్‌నగర్ బాలవెలుగు పాఠశాలలో సహ ఉద్యోగులు ఆయనకు ఆత్మీయసత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీకేఓసీ పీవో, సీఎంవోఏఐ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్, సేఫ్టీ ఆఫీసర్ లింగబాబు, వెల్ఫేర్ ఆఫీసర్ ఓంకారిబాపు, యూనియన్ల నాయకులు సిల్వేరు గట్టయ్య, అబ్దుల్ రవూఫ్, నాసర్‌పాష, వి.వెంకటరత్నం, నంబూరి శ్రీనివాస్, షాబుద్ధీన్, సారయ్య, అహ్మద్, మంగీలాల్, పాఠశాల నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# స్మార్ట్‌కిడ్జ్‌లో ఉత్సాహంగా రక్షాబంధన్

**ఖమ్మం, ఆగస్టు 19, ప్రభాతవార్త :**



స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో సోమవారం రక్షాబంధన్ వేడుకలు ఆనందోత్సవాలలో జరిగాయి. సోదర ప్రేమకు ప్రతీకగా నిలిచిన రాఖీ పౌర్ణమి ఉత్సాహాన్ని పాఠశాల చిన్నారులు సంబరంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థినీలు తమ తరగతిలో విద్యార్థులకు రక్షణ కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు. అబ్బాయిల ముంజేతికి అమ్మాయిలు రాఖీ కట్టి మిఠాయి తినిపించి తన సోదర ప్రేమను చాటి చెప్పారు. రాఖీ పౌర్ణమి వేడుకలలో పాఠశాలలో సంబరాలు వెల్లివిరిసాయి. ఈ సందర్భంగా పాఠశాల కరసస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ అనంతమైన సహోదర ప్రేమకు రక్షాబంధన్ దర్పణంగా నిలుస్తుందని అన్నారు. చిన్నారుల్లో రక్షాబంధన్ విశిష్టతను తెలియజేసేందుకు తమ పాఠశాలలో ఈ వేడుకలను నిర్వహించాము అన్నారు. నైతిక విలువలతో కూడిన విద్యను అందించి మన విద్యార్థుల్లో సోదర భావం పెంపొంది తోటి వారి పట్ల గౌరవం పెరిగి అందరము సమానమనే భావన వెల్లి విరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆత్మీయంగా రక్షాబంధన్

**- ఆనందోత్సవాల నడుమ రాఖీపౌర్ణమి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :**





మణుగూరు మం డలంలో రాఖీ పౌర్ణమి పండుగను ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అత్య ంత ఆత్మీయంగా అన్నాచెల్లెల అను బంధానికి ప్రత్యేకమైన రక్షా బంధన్‌ను ఎంతో ఆనందోత్సవాలతో జ రుపుకున్నారు. సు దూరప్రాంతాల నుంచి సోదరిలు వచ్చి సోదరులకు రాఖీలు కట్టి తమ ఆప్యాయత, ప్రేమానురాగాలను తెలిపారు. అన్నలకు చెల్లెల్లు రాఖీలు కట్టి ఆశీస్సులు అందుకున్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు హైదరాబాద్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దనసరి సీతక్క, సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రయాణికుడి ప్రాణాలు కాపాడిన ఆర్టీసి నర్సంపేట డిపో సిబ్బంది

నర్సంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త

ఆర్టీసి సంస్థ ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే కాదు. ప్రయాణికుల ప్రాణాలను సైతం కాపాడగలమని నిరూపించి మానవత్వం చాటారు. ఆర్టీసి నర్సంపేట డిపోకి చెందిన సిబ్బంది. ఆదివారం ఆర్టీసి నర్సంపేట డిపోకు చెందిన టీఎస్ 24జడ్0023 నెంబర్ గల ఎక్స్‌ప్రెస్ బస్సు హనుమకొండ నుండి నర్సంపేటకు బయలుదేరింది. నర్సంపేట బస్టాండ్ రాగానే బస్సులోని ప్రయాణికులందరు దిగిపోతుండగా 21 సంవత్సరాల యువకుడు పిట్స్ వచ్చి కొట్టుమిట్టాడుతున్నాడు పడిపోయి గమనించిన ఆన్ డ్యూటి కండక్టర్ మంద రాజు అప్రమత్తమై ఆలస్యం చేయకుండా అంబులెన్స్ 108కు, డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మికి ఛరవాణిలో



సమాచారాన్ని అందించాడు. బస్సులో ప్రయాణం చేస్తున్న ఒక ప్రయాణికుడైన డాక్టర్ స్పందించి పిట్స్‌తో ఉన్న ఆ యువకుడికి వెంటనే ప్రథమ చికిత్స అందించాడు. అంబులెన్స్ రాక ఆలస్యం కావడంతో డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి సూచన మేరకు అదే బస్సును పోలీసులు, డీఐ తోటకూరి వెంకటేశ్వర్లు డ్రైవర్ కెఎన్‌గౌడ్, కండక్టర్ మంద రాజులు వెంటనే స్థానిక పట్టణంలో గల ప్రభుత్వ జిల్లా దవఖానకు తరళించి వెంటనే డాక్టర్లు ఆ ప్రయాణికుడికి వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడగలిగారు. ఇలా సకాలంలో ఆ ప్రయాణికుడి ప్రాణాలు కాపాడి మానవత్వం చాటిన కండక్టర్ మంద రాజు, డ్రైవర్ కెఎన్ గౌడ్‌ను డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి అభినందించగా ప్రయాణికుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆ యువకుడిది మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పేరుపుగొండ అజయ్‌గా గుర్తించిన ఆర్టీసి అధికారులు ఇతడి వద్ద లభించిన రెండు 40వేల విలువైన సెల్‌ఫోన్‌లను, కొంత నగదు సొమ్మును అతడి బంధువులకు అందించి స్ఫూర్తిగా నిలిచారు.

## ఘనంగా ఫోటోగ్రఫి దినోత్సవ వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త



నర్సంపేటలో 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫోటో కెమెరా పితామహుడు లూయిస్ మండే డాగురే చిత్రపటానికి పూలమాల వేసి పతాకావిష్కరణ చేశారు. డాగురేను పుట్టిన రోజు పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేసుకుతన్నారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు గిరగాని దుర్గేష్ మాట్లాడుతూ అందరి ఐక్యమత్యంతో ఉండి ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ అద్యక్షులు గట్ల అమరేందర్, ప్రధాన కార్యదర్శి దొంతి సంతోష్‌గౌడ్, కోశాధికారి తక్కలపల్లి సోమేశ్వర్, ఉపాధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సయ్యద్‌జావిద్, అలంపల్లి నరేష్, బండారు సురేష్, కుసుమ శంకర్, బేతి విశ్వబిందు, బేతి కన్నయ్య, తాడికొండ శివ, శ్రీనివాస్‌రెడ్డి, సిరమల నరేందర్, వల్లాజి సతీష్, చేరాల రాజు, గిన్నారపు అనిల్, ఆకుల రాజు, ఆకారపు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో...:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో యూనియన్ కమిటీ అధ్యక్షులు తడుగుల స్వామి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తోడి కోటి, సంఘ ఉపాధయక్షులు జాడి కిరణ్, కోశాధికారి పొలసాని రవి, ప్రధాన కార్యదర్శి తోడి కుమార్, గౌరవ అధ్యక్షులు భయ్యా శ్యామ్‌తో పాటు జాడివెంకటేష్, నాగరాజు, బానోతు శ్రీను, కల్లెపు రాజు, జనగాం ప్రవీణ్, కార్తిక్, సతీష్, వెంకటేష్, ఆకుల శ్రీను, సాయి, వాసు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో రక్షాబందన్ సంబరాలు

నర్సంపేట, ఆగస్టు 19,ప్రభాతవార్త



అన్నా చెల్లెల్ల అనురాగ బందానికి అక్కాతమ్ముల్ల ఆప్యాయత బందానికి ప్రతీకగా జరుపుకునే రక్షాబందన్ పండుగను డివిజన్‌లో సోమవారం ప్రజలు ఎంతో సంబురంగా నిర్వహించుకున్నారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో వచ్చే ఈ రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని ఆడపడుచులు తమ అన్నదమ్ముళ్ల రక్షణ కోరుతూ రాఖీలు కడుతుంటారు. ప్రతి ఒక్కరు అనురాగ అప్యాయతలు కలిగి ఉండాలని కోరుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. అదేవిధంగా స్నేహితులు సైతం వారి క్షేమాన్ని కోరుకునే వారికి రాఖీలు కట్టి ఎల్లప్పుడు సంతోషంతో సు:ఖశాంతులతో వర్ధిల్లాలని ఆడపడుచులు దీవిస్తూ రాఖీలు కట్టారు.

## పలు గ్రామాల్లో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణి

చెన్నారావుపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు అందించారు. పత ముగ్ధంపురం గ్రామంలో గాండ్ల ప్రదీప్ కట్టూరి మంజుల, కొండపర్తి దివ్య జ్యోతి, నాంపల్లి సంపత్‌కు అనారోగ్య కారణంగా వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం రిలీఫ్‌ఫండ్ కింద మొత్తం 70500 రూపాయల చెక్కులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల ప్రకారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ననుమాస వీరస్వామి, మాజీ ఉపసర్పంచ్ ననుమాస కర్ణాకర్, కాంగ్రెస్ నాయకులు పోలెపల్లి బిక్షపతి, అలువాల శ్రీను, శంకేశి రంజిత్, యూత్ గ్రామ పార్టీ అధ్యక్షులు గాండ్ల రాజేందర్, వల్ల ఉప్పల్య, కొండపర్తి గంగాధర్, మాదాసి సునీల్, మాదాసి రమేషన, పఠాన్ యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.

**–చెరువుకొమ్ముతండాలో...**

మండలంలోని చెరువుకొమ్ముతండాకు చెందిన బాధితులు వాంకుడోతు నవీన్ రూ.19500 భూక్య వినోద విజయలకు రూ.16000 సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి ఎల్లాయిగూడెం మాజీ ఎంపిటిసి రమబాయి, మైబుసింగ్‌రాథోడ్ అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు కొర్ర మోహన్, భూక్య వస్రాం, రవి, జఫర్, తదితరులు పాల్గొన్నారు.

**–ఖాదర్‌పేటలో....**

సీఎం రిలీఫ్ చెక్కులను బాధిత కుటుంబాలైన ముసుకు వినయ్ లక్కర్స్ శృతిలకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కల్‌చెడలో ఎమ్మెల్యే దొంతి జన్మదిన వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త



మండలం లోని అక్కల్‌చెడ గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణిచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని రమేష్, మాజీ ఉపసర్పంచ్ వీరన్ననాయక్, బోనగిరి సారయ్య, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెంకన్న, బోనగిరి స్వామి, బాదావత్ వీరునాయక్, భూక్య సురేష్, ముత్యం భద్రయ్య, పెద్దమ్మల రాజేందర్, ఇస్లావత్ స్వామి, ఆకుల అశోక్, ఈర్ల వనిత, శ్రీను, చందర్, మధుగౌడ్, నర్సయ్య, ఇస్లావత్ పోటియా, రాంచంద్రు, వీరన్న, బాబు, బిక్షపతి, బాదావత్ బాలు, సురేష్, తేజావత్ శివ, భూక్య రాజు, నవీన్,రాజు, శివ, శ్రీను, నర్సింహా, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట వార్త
నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## గురిజాల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త



అన్నా చెల్లెళ్ల అనుబంధం అనురాగం, మానవీయ సంబంధాలను విశ్వమాన సౌభ్రాతృత్వాన్ని నేటి తరాలకు తెలియజేయాలన్నా తపనతో జడ్జిహెచ్ఎస్ గురిజాల పాఠశాలలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జి రామచంద్రరావు మాట్లాడుతూ పాఠశాలలో చిన్ననాటి నుండే సోదరా సోదరీమణులు కలిసి మెలిసి చదువుకోవాలని ఉద్భోదించారు. సమానత్వ భావనతో మెదులుకోవాలని అన్నా చెల్లెల్లు తమ్ముడు అక్కయ్య అనే భవనతో విద్యార్థిని విద్యార్తులు పాఠశాలలో మెదలుకోవాలని అమ్మానాన్నల కలలను నెరవేర్చాలని పాధ్యాయులు బోధించే మంచి మాటను అనుసరించి భవిష్యత్‌లో భారత మాత ముద్దుబిడ్డలుగా ఎదగాలని ప్రయోజకులుగా మారాలని విద్యార్థులను కోరారు. పిఆర్‌పిత ఈచంద్రశేఖర్, చంద్రకళ, నాగమణి, ఎండి రాయబోస్, వి.రవికుమార్, బి.రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు.

## తమ్ముడిపై మమకారాన్ని మర్చిపోలేక విగ్రహానికి రాఖీలు

చెన్నారావుపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త



రక్తబంధంతో పుట్టిన తమ్ముడు కళ్లముందే లేక దూరమైన అప్యాయత అనురాగం సోదరభావాన్ని మర్చిపోలేక ఇద్దరు సోందరీమణులు తమ్ముడి విగ్రహానికి రాఖీలు కట్టి అక్క తమ్ముడి అనుబంధాన్ని చాటుకున్న సంఘటన మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో సోమవారం నెలకొంది. గ్రామానికి చెందిన బోనగిరి ఐలయ్య సారయ్య దంపతులకు కుమార్తెలు శిరీష, ప్రవళికలు కుమారుడు హరిప్రసాద్ కాగా గత కొద్ది సంవత్సరాల క్రితం హరిప్రసాద్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఈ క్రమంలో కుమారుడిపై ప్రేమను చంపుకోలేక తల్లిదండ్రులు తన పంట పొలం వద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కాగా సోమవారం రాఖీ పండుగను పురస్కరించుకొని వారిద్దరు తమ్ముడి విగ్రహానికి రాఖీ కట్టి తన యొక్క సోదర భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నబోయిన అనిల్, సంకెళ్ల శ్రీకాంత్ తదతరుల పాల్గొన్నారు.

## పల్లెపల్లెన ఘనంగా రాఖి పండుగ వేడుకలు

బయ్యారం,ఆగస్టు19,ప్రభాతవార్త

అక్కాచెల్లెల్ల రక్ష తమ గురుతర బాధ్యత అని రక్షాబంధన్ కర్తవ్యాన్ని గుర్తుచేసుకుంటూ శ్రావణమాసం పౌర్ణమినాడు రాఖిలు కట్టుకుంటూ జరుపుకునే వేడుక భారతీయ సంస్కృతి సాంప్రదాయాల ఔన్నత్యాన్ని యావత్ ప్రపంచానికి చాటుతూ అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక అయిన రాఖి పౌర్ణమి వేడుకలు సోమవారం మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. పుట్టినింటి నుండి మెట్టినింటికి వెళ్లిన చెల్లెల్లు అన్నలకు, తమ్ముళ్లకు రాఖిలు కట్టి ఈ బంధం జన్మజన్మలు కొనసాగాలని ఆశీర్వాదం పొందారు. అనంతరం మిఠాయిలు తినిపించుకొని సంతోషంగా గడిపారు. దీంతో మండల కేంద్రంలో స్వీట్, రాఖి దుకాణాల్లో సందడి వాతావరణం నెలకొంది.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

*పరకాల, ఆగస్టు 19, ప్రభాతవార్త*



భారతీయ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతిరూపంగా భావించే రక్షాబంధన్ వేడుకను సోమవారం పరకాల డివిజన్ వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆడపడుచులు పుట్టింటికి చేరుకొని తమ సోదరులకు ప్రేమతో, కలకాలం సంతోషంగా జీవించాలని ఆకాంక్షిస్తూ రాఖీలు కట్టి దీవించారు. దీనికి ప్రతిగా సోదరులు నూతన వస్త్రాలు బహుమతులను కానుకగా అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులంతా సమీప ఆలయాలకు తరలివెళ్లి ప్రత్యేక పూజలు జరిపారు. పట్టణంలోని భవాని కుంకుమేశ్వర దేవాలయం, శివాలయం, సాయిబాబా మందిరాలు భక్తులతో కిటకిటలాడాయి. బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టి ఆత్మీయ భావాన్ని పంచారు. యువజన సంఘాలు, విద్యార్థి సంఘాలు రాఖీ పండుగను భారతీయ సంప్రదాయానికి నిలువుటద్దంగా భావించి ఘనంగా జరుపుకున్నారు. చిన్నా పెద్దా అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఆనందోత్సవాల నడుమ రాఖీ పౌర్ణమి వేడుకలలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి ముంజేతులకు వివిధ రంగులత్లో ఆకర్షనీయమైన రూపాల్లో కళకళలాడుతూ రాఖీలు దర్శనమిచ్చాయి. నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక పూజలు చేసి సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టడం ఆనవాయితీగా వస్తోంది. చెడుపై విజయాలను సాధిస్తూ, ఎల్లవేళలా నాకు రక్షగా ఉండాలని సోదరీమణులు ఆకాంక్షించగా, సోదరులు ఆ హామిని నిలబెడ్తామని ఆశీర్వదిస్తూ కానుకలను సమర్పించుకున్నారు. ప్రతి ఇంట్లోనూ రక్షాబంధన్ వేడుకల సందడే కనిపించింది. కుల మతాలకు అతీతంగా ఆత్మీయులైన ముస్లింలకు సైతం హిందు సోదరీమణులు రాఖీలు కడుతూ భిన్నత్వంలో ఏకత్వం సాధించిందన్న నానుడికి ఈ వేడుకల ప్రత్యక్ష నిర్దశనంగా నిలుస్తోందని వ్యక్తులు అభిప్రాయపడ్డారు. మొదటి నుడి రాఖీపౌర్ణమిని ఈ ప్రాంతంలో ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇక పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో రెండు మూడు రోజుల నుండే రక్షాబంధన్ కార్యక్రమాలను కొనసాగిస్తూ విద్యార్థులచే ఒకరినొకరు రక్షాబంధనాలు ధరింపచేసి వారి మధ్య సోదరభావాన్ని పెంపొందించారు.

## అనురాగం అనుబంధాలకు ప్రతీక రక్షాబంధన్

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*పరకాల, ఆగస్టు 18, ప్రభాతవార్త*

మానవీయ సంబంధాలను పటిష్టం చేస్తూ ప్రేమానురాగాలను పంచడమే రక్షాబంధన్ ఉద్దేశమని పరకాల శాసనసభ్యుడు ప్రకాష్‌రెడ్డి అన్నారు. రక్షాబంధన్ పురస్కరించుకొని సోమవారం పరకాల మాజీ ఎంపిపి తక్కల్లపల్లి స్వర్ణలత ఎమ్మెల్యేకు రాఖీ కట్టి ప్రేమను పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ అనురాగం ఆప్యాయత, అనుబంధాలను పంచేదే రాఖీ పండుగ అని అభివర్ణించారు. సోదరసోదరీమణులు అనుబంధానికి గుర్తుగా మాత్రమే కాకుండా ఆత్మీయుల మధ్య కూడా ఐక్యమత్యానికి పరస్పర చిహ్నంగా రాఖీ పౌర్నమి పండుగ చేసుకుంటారని అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా పరకాల నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్రమైన సోదరభావాన్ని బలోపేతం చేసే పండుగే రాఖీ అని. దేశ సంస్కృతి, సాంప్రదాయాలలో ఇది గొప్ప ఆచారమని, ప్రజల మధ్య సోదరభావం మరింతగా విరిసిల్లాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆకాంక్షించారు.



## రక్షా బంధన్‌తోపాటు వృక్షా బంధన్

*అశ్వాపురం,ఆగస్టు19,ప్రభాతవార్త.*



మండల వ్యాప్తంగా సోమవారం ప్రజలు రక్షాబంధన్ వేడుకలు జరుపుకుంటుండగా మొండికుంట మాజీ సర్పంచ్,ఉపసర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి,మేడవరపు సుధీర్ రక్షాబంధన్‌తో పాటు వృక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించారు.కుటుంబసభ్యులతో రక్షా బంధన్ కార్యక్రమం ముగిసిన అనంతరం మొండికుంట పల్లె ప్రకృతివనంలో వున్న రాష్ట్ర వృక్షం జమ్మిచెట్టుకు రాఖీలు కట్టి వృక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోదరులు ఎంతో ఎత్తుకు ఎదగాలనే కోరుకునే సోదరీమణుల్లాగ వృక్షాలు పెరిగితేనే మానవాళికి మనుగడ అనే సంకల్పంతో వృక్షానికి రాఖీ కట్టినట్లు గ్రామప్రజలు విరివిగా చెట్లు నాటి మానవాళి మనుగడకు తోడ్పాటునందించాలని కోరారు.

## ఖమ్మం జిల్లాకే దక్కిన నీళ్ళు నిధులు నియామకాలు

**-భద్రాద్రి జిల్లాపై ముగ్గురు మంత్రుల సవతితల్లి ప్రేమ**

*అశ్వాపురం,ఆగస్టు19,ప్రభాతవార్త.*



ముగ్గురు మంత్రులు వున్న ఖమ్మం జిల్లాకే నీళ్ళు నిధులు నియామకాలు వర్తిస్తున్నాయని మొండికుంట మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఆయన మొండికుంటలో విలేకరులతో మాట్లాడుతూ భద్రాద్రికొత్తగూడెం జిల్లాపై సవతితల్లి ప్రేమను కనబరుస్తూ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.మండలంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ద్వారా స్థానిక ప్రజలకు నియోజకవర్గానికి జిల్లాకు చుక్క నీరు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాకు తరలిస్తున్నారన్నారు.రైతు రుణమాఫీ విషయంలో ఖమ్మం జిల్లాలో లక్షమంది రైతులకు రుణమాఫీ వర్తిస్తే భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో సుమారు 52వేల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించిందని తెలిపారు.నియమకాలలో,నాలుగు కార్పోరేషన్ చైర్మన్లు ఖమ్మం జిల్లా వాసులకే కేటాయించారని భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు కేటాయించిన ఒక్కటి ములుగు జిల్లాకే వర్తిస్తుందని తెలిపారు.ఇప్పటికైనా ముగ్గురు మంత్రులు వివక్ష విడనాడి ఖమ్మం జిల్లాతో సమానంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు నీళ్ళు నిధులు నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## సింగరేణి అధికారులకు రాఖీ కట్టిన సేవా మహిళలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :*

రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని సోమవారం సింగరేణి ఎంప్లాయీస్ వైవ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఏరియా ఇన్‌చార్జి ఎస్వోటూ జీఎం వీరభద్రరావు, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్‌లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, సేఫ్టీ ఆఫీసర్ రామారావు, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు, రాంబాబు, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు వి.కృష్ణంరాజు, వై.రాంగోపాల్, సేవా కార్యదర్శి షేక్ షాకీర బేగం, ఎండీ జమీలాబేగం, సంధ్య, సత్యవతి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :*

మణుగూరు, అశ్వాపురం మండలాల్లోని వృద్ధాశ్రమాల్లో నవీన్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. యూత్‌లీడర్ బుద్దరాజు నవీన్‌బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు ఆస్పత్రుల్లో రోగులకు, అమ్మానాన్న, ఆరీఫాఅండ్‌రోష్నీ వృద్ధాశ్రమాల్లో పండ్లు, రొట్టెలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

జయశంకర్ వార్త

**జయశంకర్ భూపాలపల్లి,భూపాలపల్లి రూరల్,మల్హార్‌రావు,రేగొండ**

## ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

*భూపాలపల్లి, ఆగస్టు19, ప్రభాతవార్త*



ప్రేమాను రాగాలకు ప్రతీక రాఖీ పండుగను భూపాలపల్లి పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. రాఖీ పండుగ సందర్భంగా మహిళలు రాఖీలను కొనుగోలు చేసుకునేందుకు షాపుల వద్ద బారుగా నిలిచారు. రాఖీ పండుగ పర్వదినంను పురస్కరించుకొని రాఖీ కట్టడంలో భాగంగా స్వీట్లు, పండ్లు, రాఖీలను కొనుగోలు చేసుకునేందుకు ఆయా దుకాణాల వద్ద ఉండగా కిక్కిరిసి పోయాయి. దూర ప్రాంతాలకు వెళ్లటం కోసం మహిళలు బస్టాండ్ వద్ద బస్‌ల కోసం గంటల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. రాఖీ పండుగ సందర్భంగా ప్రతి ఇంటా మహిళలు తమ తోడ బుట్టిన అన్న, తమ్ముడికి రాఖీ కట్టడం కోసం ఇతర ప్రాంతాల నుండి వచ్చిన హిందూ సాంప్రదాయాలను నిలబెట్టుకున్నారు.

## అసెంబ్లీ స్పీకర్‌ను కలిసిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19 :*

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ వద్ద రాష్ట్ర శాసనసభా స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

**-మండలంలో 40శాతం మంది రైతులకే వర్తించిన మాఫీ**

**-కుంటి సాకులతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం**

**-గతంలో వైఎస్సార్ చేసినట్లుగా రైతులందరికి వర్తింపజేయాలి**

*అశ్వాపురం,ఆగస్టు19,ప్రభాతవార్త.*

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసినట్లుగా రైతు రుణమాఫీ రాష్ట్ర రైతులందరికి వర్తింపజేయాలని మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లు మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఆయన మొండికుంటలో విలేకరులతో మాట్లాడుతూ కుంటి సాకులతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికి రుణమాఫీ వర్తింపజేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. పంట రుణాలు పొందిన రైతులందరి ఆధార్‌కార్డులు,పట్టాదారు పాసు పుస్తకాలు,బ్యాంకు ఖాతాలు బ్యాంకులలో మరియు ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘాలలో అందుబాటులో వుంటాయని,అప్పులిచ్చిన బ్యాంకుల సొసైటీలను ఆధారంగా చేసుకొని రుణమాఫీ వర్తింపజేయాలి తప్ప వ్యవసాయాధి కారులకు సంబంధమేంటని ప్రశ్నించారు. రాష్ట్రవాప్తంగా రెండులక్షల రూపాయల రైతుల రుణమాఫీ చేయడానికి 40వేల కోట్ల రూపాయలు ఖర్చవుతాయని వరంగల్ రైతు డిక్లరేషన్‌లో స్పష్టంచేసిన ప్రభుత్వం కేవలం 17వేల కోట్ల రూపాయలు 40శాతం మంది రైతుల ఖాతాలో జమచేసి పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ జరిగినట్లు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా వుందన్నారు.అందులో సగం నిధులు పంటసాగుకు ముందు తొలకరిలో రైతుబంధుకు ప్రభుత్వం చెల్లించాల్సిన నిధులే వున్నాయని తెలిపారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ పొందని వేలాదిమంది రైతులు ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని,ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి వ్యసాయాధికారులతో సంబంధంలేకుండా పంటరుణాలిచ్చిన బ్యాంకులు సొసైటీల ద్వారా సంప్రదింపులు జరిపి అప్పులున్న రైతుల ఖాతాలలో రెండు లక్షల రూపాయలు జమ చేయాలని లేకపోతే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్**

*మహబూబాబాద్,ఆగస్టు19,ప్రభాతవార్త*

ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. సోమవారం ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజావాణిలో రెవెన్యూశాఖకు 7, స్త్రీ,శిశుసంక్షేమశాఖ1, ఎల్డిఎం1, డిపిఓ1, డిఎఫ్ఓ1, డిపిఆర్ఓ1, పోలీస్1, మొత్తం 13ధరఖాస్తులు వచ్చాయని వాటి పరిష్కార నిమిత్తం సంబందిత శాఖల అధికారు లకు అందజేశా మన్నారు. ఈ ధరఖాస్తులను



పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరిం చాలని, లేనియెడల తగిన సూచనలు ఇవ్వా లన్నారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన కుమార్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

*మరిపెడ,ఆగస్టు19,ప్రభాతవార్త*



అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి వేడుకలు సోమవారం మరిపెడ మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. పుట్టినింటి నుండి మెట్టినింటికి వెళ్లిన చెల్లెల్లు అన్నలకు, తమ్ముళ్లకు రాఖీలు కట్టి ఈ బంధం జన్మజన్మలా కొనసాగాలని ఆశీర్వాదం అందుకున్నారు. మిఠాయిలను పంచుకొని రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. దీంతో పట్టణంలోని స్వీటు దుకాణాలు, రాఖీ దుకాణాల్లో సందడి నెలకొనడంతో పండుగ వాతావరణం నెలకొంది.

## పోలీస్ స్టేషన్‌లో రక్షాబంధన్ వేడుకలు

*బయ్యారం,ఆగస్టు19,ప్రభాతవార్త*



సొదర భావానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం మహిళలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ రవికుమార్, పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరు రాఖీ పండుగను సొభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆనందోత్స వాలతో జరుపుకుంటారని, తమ సొదరిమణులకు ఏ ఆపద రాకుండా ఎల్లవేళలా అండగా నిలబడుతామని సొదరులు భరోసా అందించడం ఈ పండుగ విశిష్టత అని సిఐ గుర్తు చేశారు.

## గాంధీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యం అంటే ఇదేనా..?

**-గ్రామగ్రామాన వందల సంఖ్యలో బెల్టుషాపుల నిర్వహణ**

**-పల్లెల్లో కొనసాగుతున్న అక్రమ మద్యం అమ్మకాలు**

**-మద్యం మాఫియా దాహానికి పేద,మద్యతరగతి కుటుంబాలు బలి**

**-కిరాణ, కూరగాయాల దుకాణాల్లో యదెచ్చగా బెల్టుషాపుల నిర్వహణ**

*బయ్యారం,ఆగస్టు19,ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం బెల్టుషాపులను రద్దు చేయాలని ఒ ప్రక్క కసరత్తు ప్రారం భించింది. బయ్యారం మండలంలో 29 గ్రామ పంచాయతీల్లో 64గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో వందల సంఖ్యలో కిరాణ దుకాణాలు, బడ్డీకోట్లు, కూరగాయాల దుకాణం, రహదారుల వెంట అనుమతి లేకుండా వైన్‌షాపుల నిర్వహకుల సిండికేట్ వ్యాపారం యదేచ్చగా బెల్టుషాపులకు మద్యం తరలిస్తూ సిసాకు రూ. 20నుండి 60వరకు వసూలు చేస్తూ వినియోగదారుల జేబుకు చిల్లుపెడుతూ యదెచ్చగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. దీంతో గ్రామాల్లో నేర ప్రవృత్తి పెరిగి కుటుంబాలు చిద్రం అయిపోతున్నాయి. ఇంతా జరుగుతున్నా సిండికేట్ వైప్‌షాపులపై ఎలంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామాల్లో మహిళలు జాగృత పరిచే నాయకులు లేక కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా మహిళలు, మహిళా సంఘాలు జాగృతపడి సిండికేట్ మద్యం షాపుల నుండి బెల్టుషాపులకు మద్యాన్ని అడ్డగించి గ్రామాలను బెల్టుషాపు రహిత గ్రామాలుగా తీర్చిదిద్దినప్పుడే గాంధీజి కలలు కన్న గ్రామస్వరాజ్యం నిలబడుతుందని పలువురు చర్చించుకుంటున్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**-ప్రజాహృదయం సంస్థ ఆధ్వర్యంలో చెట్లకు రాఖీ కట్టి వేడుక నిర్వహణ**

**-హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న**

*మహబూబాబాద్,ఆగస్టు19,ప్రభాతవార్త*



జిల్లాలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దైద వెంకన్న ఆక్సిజన్ ఇచ్చే చెట్లకు పసుపు,కుంకుమ పెట్టించి మహిళలతో రాఖీలు కట్టించారు. ఈ సందర్భంగా ఎంఎస్పి జాతీయ నాయకులు పీరయ్యతో కలసి వారు మాట్లాడుతూ చెట్లు లేకుంటే మానవ మనుగడ లేదన్నారు. రాబోయే భావితరాల కోసం గత 16సంవత్సరాలుగా పూర్తిస్థాయిలో మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా పెంచి వాటివల్ల కలిగే ఉపయోగాలపై ప్రజల్లో చైతన్యపరుస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు విదిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. నేడు మనం నాటిని మొక్కలు వృక్షాలుగా ఎదిగి భావితరాల వారికి కాలుష్యంలేని ప్రకృతిని అందించినవారం అవుతామన్నారు. గతంలో ఇక్కడ నాటిని మొక్కలకే రాఖీ పండుగ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.డి రజియా, కైక, పద్మ, సునిత, యాకమ్మ, సౌమ్య, సరిత, పాషా, కృష్ణవేణి, వెంకన్న, చంద్రశేఖర్, బిక్షపతి, రమ తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో రాఖీ వేడుకలు

*మహబూబాబాద్,ఆగస్టు19,ప్రభాతవార్త*



రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్‌కు తన సొదరి రాఖీ కట్టి శుభా కాంక్షలు తెలిపి ఆశీర్వాదం అందుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి ఇంట్లో ఆనందాలు వెల్లివిరియాలని, అన్నచెల్లెల్ల అనుబంధం నిండునూరేళ్ల ఆనందకరంగా సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## ఘనంగా రాఖీ వేడుకలు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు19,ప్రభాతవార్త*

అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి వేడుకలు సోమవారం మహబూబాబాబాద్ మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. పుట్టినింటి నుండి మెట్టినింటికి వెళ్లిన చెల్లెల్లు అన్నలకు, తమ్ముళ్లకు రాఖీలు కట్టి ఈ బంధం జన్మజన్మలా కొనసాగాలని ఆశీర్వాదం అందుకున్నారు. మిఠాయిలను పంచుకొని రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. దీంతో పట్టణంలోని స్వీటు దుకాణాలు, రాఖీ దుకాణాల్లో సందడి నెలకొనడంతో పండుగ వాతావరణం నెలకొంది.



# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**-సొదరునికి రాఖీ కట్టిన చిన్నారి**

*మహబూబాబాద్,ఆగస్టు19,ప్రభాతవార్త*



రాఖీ పౌర్ణమి వేడుకలు సోమవారం జిల్లాకేంద్రంతో పాటు మండలంలోని జంగిలిగొండ గ్రామంలో ఘనంగా జరిగాయి. అన్నచెల్లెల్ల బంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి సందర్భంగా పెళ్లి అయి మెట్టినింటికి వెళ్లిన ఆడపడుచులు పుట్టింటికి వచ్చి తమ సొదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుతూ తమ బంధం ఇలాగే కలకాలం ఉండాలని వారు కోరుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లా కేంద్రంలో రాఖీ దుకాణాలు, స్వీటుషాపుల్లో సందడి వాతావరణం నెలకొంది. మహిళా ప్రయాణికులతో బస్సులు కిక్కిరిసాయి. గతేడాది కంటే ఈ యెడాది రాఖీల ధరలు విపరీతంగా పెరిగాయని మహిళలు చెబుతున్నారు. సొదరిమణులు తమకు రక్షగా తమ సొదరులు ఎల్లవేళలా ఉంటారని రాఖీ పౌర్ణమి వేడుక నిర్వహించుకుంటారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లా అంతటా పండగ వాతావరణం సంతరించుకుంది.

## బందువుల గృహప్రవేశానికి వెళ్తూ అనంతలోకాలకు

**-గాంధీపురం సమీపంలో బ్రిడ్జిని ఢీకొట్టిన టాటాఎస్**

**-ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు**

*మహబూబాబాద్,ఆగస్టు19,ప్రభాతవార్త*



బందువుల గృహ ప్రవేశానికి వెళ్తూ వాహనం బొల్తాపడడంతో ఒకరు మృతిచెందగా ఇద్దరు గాయాలపాలైన సంఘటన సోమవారం ఉదయం మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారు గాంధీపురం సమీపంలో చోటుచేసుకుంది. ఏఎస్సై రమేష్ కథనం ప్రకారం కొత్తగూడెం జిల్లాకు చెందిన తాటి యుగందర్ కుటుంబంతో కలసి తొర్రూరులో తమ బందువుల గృహ ప్రవేశానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో ఇల్లందు వరకు బస్సులో ప్రయాణం చేశారు. ఇల్లందు నుండి మహబూబాబాద్‌కు టాటామ్యాజిక్‌లో వస్తున్న క్రమంలో గాంధీపురం స్టేజి సమీపంలో ఉన్న బ్రిడ్జిని అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో టాటామ్యాజిక్ పల్టి కొట్టింది. అటుగా వెళ్తున్న వారు చూసి టాటామ్యాజిక్‌ను లెపి క్షతగాత్రులను బయటకు తీశారు. అందులో 8మంది కుటుంబ సభ్యులు ఉండగా యుగందర్(47) అక్కడికక్కడే మరణించాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతునికి బార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## బెల్టుషాపులను వెంటనే రద్దు చేయాలి

*బయ్యారం,ఆగస్టు19,ప్రభాతవార్త*



మండలంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టుషాపులను వెంటనే రద్దు చేయాలని పివైఎస్ జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలో అక్రమంగా బెల్టుషాపుల్లో హోల్‌సెల్ ధరల కంటే అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తూ సొమ్ముచేసుకుంటూ సామాన్యుల జేబులకు చిల్లు వేస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల వినియోగదారులు, పేదవారి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోవడమే కాక కుటుంబ తగాదాలు, అనారోగ్యాల పాలవుతున్నారని విమర్శించారు. మండలంలో మద్యం మాఫియా నీడిలో అధికారులు పనిచేస్తున్నారని తక్షణమే అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టుషాపులను రద్దు చేయాలని లేనియెడల ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## అనురాగ, రక్తసంబంధాలకు ప్రతీక రక్షాబంధన్

గార్ల, ఆగష్టు19 ప్రభాతవార్త:



అన్నా, చెల్లెళ్ళు, అక్క తమ్ముళ్ల అనురాగ బంధాలు, రక్త సంబంధంతో పాటు ఆత్మీయ అనుబంధం గల అక్కా చెల్లెలు, తమ సహోదరులకు వారి హృదయాల్లో ఉన్న ప్రేమకు గుర్తుగా జీవితకాలం ధైర్యాన్ని, సంతోషాలను అందించి తోడుగా ఉండాలని రాఖీపట్టీలను కట్టి అనుబంధాలను రెట్టింపు చేసేలా సోమవారం మండలంలో రక్షాబంధన్‌ను అత్యంత సంబరాలతో ఘనంగా జరుపుకున్నారు. నడుస్తున్న కంప్యూటర్ జనరేషన్‌లో, తీరిక లేక దూరమవుతున్న తోబుట్టు సంబందాలు రాఖీపట్టీలతో తీరిక చేసుకోవడంతో దగ్గరవుతాన్నాయి, గ్రామాలలో ఈసందడి మరింతగా కనబడుతుంది. రెండు రోజులు ముందుగా పుట్టింటికి, సోదరుడి ఇంటికి వెళ్ళాలని అతృత, మహిళలు తెల్లవారు జామునే లేచి తలంటు స్నానాలు ఆచరించి ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కొండంత అండగా ఉండే అన్నలకు, తమ్ములకు రాఖీలను కట్టి సంతోషాలతో పాటు కష్టాలలో వెన్నంటి ఉండాలని రక్షగా రాఖీపట్టీని కట్టి హారతి అందించి, స్వీట్లు తినిపించండం జరిగింది. సోదరులు తన తోబుట్టువుకు కానుకలు అందించి ఎల్లవేళలో వెన్నంటి ఉంటామనే ధైర్యాన్ని మనుసునిండ అందించడంతో అంతా ఇంట్లో సందడి సంబురాలు చేసారు. మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రతి ఇంటా ఆడపడుచులు పుట్టింట సందడితో గ్రామాలు కళకళలాడాయి. తోబుట్టువులతో పాటు ఆత్మీయులు కూడ సోదర భావంతో రాఖీలు కట్టి ఆత్మీయతను పంచుకొని కుటుంబ సంబందాలను పెంచుకున్నారు. మాజి జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, మాజీ ఎంపిపి భట్టు నాగరాజు, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాజివైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, మాజీసర్పంచులు అజ్మీర బన్సిలాల్, మాజీ ఎంపిటిసిలు శీలంశెట్టి రమేష్, మాళోత్ వెంకట్‌లాల్, కాంగ్రెస్ మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు గుండా వెంకటరెడ్డి, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, బిజెపి మైనార్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపిటిసీలు, వివిధ పార్టిల నేతలు మండల ప్రజలకు రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ సందర్భంగా రెండు రోజులు మండల కేంద్రంలో వ్యాపార దుకాణాలు మహిళలతో కిటకిటలాడాయి.

## సీతారామప్రాజెక్టు జలాలను అందించి ఏజన్సి ప్రాంత రైతులను ఆదుకోవాలి

గార్ల, ఆగష్టు19 ప్రభాతవార్త:

సీతారామప్రాజెక్టు జలాలను ఏజన్సి మండలాలకు తరలించి ఏజన్సి ప్రాంత రైతులను ఆదుకోవాలని ఏఐకెఎంఎసఖ రాష్ట్ర ఉపాద్యక్షులు జడసత్యనారాయణ, సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మనాయక్ అద్యక్షతన ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో రోళ్ళపాడు ప్రాజెక్టుకు కెసిఆర్ శంకుస్థాపన చేశారని, దీనిద్వారా భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలోని పినపాక, కొత్తగూడెం, ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ జియోజక వర్గాల ప్రాంతాలకు సాగునీరందేవని, డిజైన్ మార్పుతో నాగార్జున సాగర్‌కు అనుసందానం చేయడంతో ఏజన్సి ప్రాంతాల రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. బయ్యారం చెరువును బ్యాలెన్స్ రిజర్వాయర్ చేయడం వలన గార్ల మండలంలో రెండు పంటలు పండే అవకాశం ఉన్నదన్నారు. ఏజన్సి ప్రాంతాలకు సాగునీటిని అందించాలని పోరాడే నాయకులపై అప్రజాస్వామిక పద్దతిలో దాఢులు, అరెస్ట్ చేయడం సమంజసం కాదన్నారు. సాగునీటి కోసం ఉద్యమాలను ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో న్యూడెమక్రసి మండల కార్యదర్శి జి.సక్రు, కత్తిసత్యం, తదితరులున్నారు.



## హత్యకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలి

గార్ల, ఆగష్టు19 ప్రభాతవార్త:



కలకత్తాలో విధినిర్వహణలో ఉన్న జూనియర్ వైద్యురాలు డాక్టర్ మౌమితపై అత్యాచారం చేసి హత్యకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని గార్ల మండల హిందూఐక్యవేధిక ,యువత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్యురాలి హత్యను తీవ్రంగా ఖండిస్తు సోమవారం సాయంత్రం హందూ ఐక్యవేధిక ఆద్వర్యంలో స్థానిక గాంధిపార్కు నుండి క్రోవ్వొత్తులను వెలిగించి ప్రధాన పురవీధుల గుండా నిరసన ర్యాలీ నిర్వహించి నెహ్రూసెంటర్‌లో మౌమితకు నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు సోదరి, సోదరులకు అనుబంధాలకు ప్రతీకగా రాఖీలను కట్టుకొని రాఖీపండుగను జరుపుకుంటున్న గొప్ప సంస్కృతి కలిగిన భారతదేశంలో మహిళలు, బాలికలు, చిన్నపిల్లలు, యువతిలపై అత్యాచాలు, హత్యలకు పాల్పడటం ధారుణమని హేయమైన చర్యలని, ఇలాంటి ఛీడపురుగులను ఏరివేయాలని, ప్రభుత్వాలు చట్టాలను పటిష్టంగా అమలు చేసి శిక్షలు కఠినంగా విధించి ఇలాంటి ఛీడపురుగులను ఏరివేయాలని, భవిష్యత్‌లో ఇలాంటి ఘనటలు చోటు చేసుకోకుండా ఉంటాయని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కట్టారమేష్, తోడేటి శ్రీనివాస్, తాళ్ళపల్లి రవీందర్, కొదుమూరి రాకేష్, వేమిశెట్టి శ్రీనివాస్, గుగలోత్ శ్రీనివాస్, ఉపేందర్‌రెడ్డి, తాళ్ళపల్లి రోహిత్, పతంగి ప్రవీణ్‌కుమార్, సంగిశెట్టి ప్రభాకర్, రావూజినాయక్, యువత యాకూబ్‌పాష, చంటి, సాయి, కృష్ణ, తదితరులున్నారు.

## హత్యపై సమగ్ర విచారణ జరపాలి

తొర్రూరు,ఆగస్టు 19,ప్రభాతవార్త,



కలకత్తాలో వైద్య కళాశాల విద్యార్థినిపై హత్యచారం చేసి హత్య చేసిన ఘటనపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి చే సమగ్ర విచారణ జరిపి,దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు,సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ లు కేంద్ర ప్రభుత్వాన్ని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.సోమవారం డివిజన్ కేంద్రంలో సిపిఐ,సిపిఎం వామ పక్ష పార్టీల ఆధ్వర్యంలో సంఘటనను నిరసిస్తూ గాంధీ సెంటర్ల నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటికి విద్యార్థినీలకు మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమైనవి అని అన్నారు.దేశంలో మద్యం,డ్రగ్స్,అశ్లీల చిత్రాలు బూత్ సహిత్యాలను పూర్తి స్థాయిలో హరికట్టకుండా నిర్భయలాంటి చట్టాలెన్ని తెచ్చిన ఉపయోగం ఏమిటని వారు ప్రశ్నించారు.కేంద్రప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై స్పందించకుండా మౌనం వెనుక అంతర్యమేమిటని విమర్శించారు.కారుకులైన దుండకులను ప్రత్యేక కోర్టుల ద్వార విచారించి కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ,సీపీఎం మండల పార్టీ కార్యదర్శులు బంధు మహేందర్,ఎండి యాకూబ్,నాయకులు కిరణ్ కుమార్ ,శ్రీను, వెంకన్న ,కుమార్, శ్రీశైలం, మహేష్, రాములు, రవి,భాస్కర్,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖి

చిన్నగూడూరు,ఆగస్టు19,ప్రభాతవార్త



మడలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో రాఖి పండుగను ఘనంగా జరుపు కున్నారు. అన్నా చెల్లెలు, అక్కాతమ్ముళ్ల మద్యన ప్రేమాభిరాగాలు సూచకంగా పండుగను జరుపుకుంటారు. అన్నకు గాని తమ్మునికి గాని ప్రేమ సూచకంగా సొదరి కట్టే రాఖి ఒక ప్రత్యేక విశేషం. రాఖిపౌర్ణమి సందర్భంగా మండలంలో పండుగ వాతావరణం నెలకొంది.

# తొర్రూరు వార్త

## ఎడ్ల మధుసూదన్‌రెడ్డి ఆర్థికసాయం

బచ్చన్నపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :



నిరుపేద పెళ్లి వివాహానికి ఎడ్ల మధుసూదన్‌రెడ్డి ఆర్థికసాయం అందచేశారు. మండలంలోని గంగాపురం గ్రామానికి చెందిన కర్ణల రజిత కి.శే.సుదర్శన్ దంపతుల కుమార్తె రేఖ వివాహానికి ఎంఎస్ఆర్ యూత్ చైర్మన్, కాంగ్రెస్‌పార్టీ నాయకుడు ఎడ్ల మధుసూదన్‌రెడ్డి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో పి.నర్సింహులు, జె.సదానందం, జి.నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జంధ్యాల పౌర్ణమి వేడుకలు

పాలకుర్తి, ఆగస్టు 19 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో జంజిరాల పౌర్ణమి నూలుపోగు పౌర్ణమిని పురస్కరించుకుని మండలకేందంలోగల పద్మశాలిలు భక్తమార్కండేయ మహర్షికి సమర్పించే పట్టువస్త్రాలను పద్మశాలిసంఘం మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమేష్ ఇంటినుంచి పద్మశాలిలు బ్యాండ్ మేళాలతో గుడివాడ చౌరస్తాలో గల ఓంకారేశ్వర ఆలయం పంచగుళ్ల దేవాలయం వరకు ఊరేగింపుగా చేరుకోవడంతో ఆలయ అర్చకులు, గంగు రఘుశర్మ, శ్రీభక్త మార్కండేయ స్వామికి పంచామృతాభిషేకం, గణపతి హోమం, యజ్ఞోపవిత ధారణ జరిపారు. అనంతరం పద్మశాలిలు అధికంగా జంజిరాలను, యజ్ఞోపవితాదారణచేసి గాయత్రిమంత్రం ఉచ్చరించి భక్తి శ్రద్దలతో ధరించారు. నూలుపోగు ఉద్భవించిన పవిత్రమైన నూలుపౌర్ణమి రక్షాబంధన్‌ను పట్టణ పద్మశాలీలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ సూపరింటెండెంట్ వెంకటయ్య, ఆలయ సిబ్బంది ఎఓం ప్రకాష్, ఎ.రమేష్, పోపా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చిదురాల ఎలలయ్య, సోమేశ్వర్, డా.మేడారపు సుధాకర్, కె.రమేష్, వరప్రసాద్, సమ్మయ్య, సుదర్శన్, పుండరీకుడు, వెంకన్న, సోమనారాయణ, వెంకన్న, సోమశేఖర్, వెంకటేశ్వర్లు, శ్రీను, వీరయ్యపాల్గొన్నారు.

## ఘనంగా రాఖీపౌర్ణమి వేడుకలు

తరిగొప్పుల, ఆగస్టు 19 ప్రభాతవార్త :

అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెల్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీపౌర్ణమి వేడుకలను మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ జంధ్యాల పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని స్థానిక భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో హోమం, ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు అంకం భిక్షపతి, మచ్చ యాదయ్య, అంకం శ్రీనివాస్, తలకొక్కుల రవీందర్, శ్రీనివాస్, మడికొండ ఉప్పలయ్య, మల్లేశం, సాంబరి నర్సింహులు, విష్ణు పాల్గొన్నారు.



# ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఘనంగా రాఖీ వేడుకలు























## నేరాలు-దారుణాలు

### గాలి వాన బీభత్సానికి 50 ఎకరాల మొక్కజొన్న నేలమట్టం

కొత్తగూడ ఆగస్టు 19 ప్రభాతవార్త



ఆదివారం రాత్రి గాలి వాన బీభత్సానికి 50 ఎకరాల మొక్కజొన్న నేలరాలి సంఘటన మండలంలోని ఓటాయి రేణ్యాతండాలో మాలోతు రాములు అనే రైతు చెందిన పది ఎకరాల మొక్కజొన్న చేను పూర్తిగా నేలమట్టం అయింది.అతని చుట్టుపక్కన ఉన్న రైతుల చేను కూడా గాలి వాన బీభత్సానికి సుమారుగా 50 ఎకరాల మొక్క జొన్న నేల మట్ట అయ్యాయని రైతులు తెలిపారు.ఎన్నో ఆశలతో జీవనోపాధి కొరకు వేసుకున్న ప్రధాన పంట మొక్క జొన్న చేను పూర్తిగా నష్టం వాటిల్లడంతో రైతులు కన్నీరు పెట్టుకున్నారు.వ్యవసాయ అధికారులు ఇట్టి పంటలను పరిశీలించి ఆధికారికంగా భీమా అందించేలా రైతులతో పాటు పలుసంఘాలు కోరుతున్నాయి.

### విద్యుద్ఘాతంతో పాడిగేదెలు మృతి



నల్లబెల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో పాడిగేదెలు(జెర్సీ ఆవులు) మృతిచెందిన సంఘటన మండలంలోని అర్షనపల్లి శివారులో సోమవారం చోటుచేసుకుంది. బాధితుని కథనం ప్రకారం మండలంలోని కన్నారావుపేట గ్రామానికి చెందిన పాడి రైతు పల్నాటి మూర్తి తన పాడి గేదెలకు వచ్చే పాలతో జీవనం కొనసాగించేవాడు. ఈ నేపథ్యంలో సోమవారం గ్రామ శివారుతో పాటు అర్షరపల్లి శివారులో ఉన్న పచ్చిక బయలులో మేత కోసం వెళ్లి పాడిగేదెలు ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలి అక్కడికక్కడే మృతిచెందారు. మృతి చెందిన పాడిగేదెల విలువ సుమారు 1,60000 ఉటుందని బాధిత రైతు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం వెంటనే సంబంధిత శాఖ ద్వారా నష్టపరిహారం చెల్లించడంతో పాటు తనకు న్యాయం జరిగేలా చూడాలని బాధిత రైతు ప్రభుత్వాన్ని కోరారు. సంఘటనతో గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

### బహుజన వీరుడికి ఘన నివాళి

మోతె,19ఆగస్టు,ప్రభాతవార్త:

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాప్పన్న గౌడ్ 374వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జై గౌడ ఉధ్యమకారుడు బొడ్డు సాలయ్య గౌడ్,హరికృష్ణ గౌడ్, ఆంజనేయులు గౌడ్ ,తదితరలు పాల్గొన్నారు.



# ప్రజాసమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**జనగామ కలెక్టరేట్, ప్రభాతవార్త :** జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న మిగిలిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకేంద్రానికి చెందిన కె.నరేందర్, వ్యవసాయశాఖకు సంబంధించి రైతురుణమాఫీ కొరకు సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకున్నారు. అలాగే పలు సమస్యలపై లింగాలఘణపురం మండలం కుందారం, పటేల్‌గూడెం, స్టేషన్‌పూర్ మండలం నమిలిగొండ, రఘునాథపల్లి మండలం ఖిలాషాపురంలకు చెందిన బాధితులు వారి సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదుచేశారు. ప్రజావాణి కార్యక్రమంలో పది దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రజలనుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారంలో వేగం పెంచి త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, డీఆర్‌డీవో వసంత, డీఈవో కె.రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, డిడబ్ల్యుఒ జయంతి, డీఏవో వినోద్‌కుమార్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రికి రాఖీ కట్టిన నగర మేయర్

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మేయర్‌తోపాటు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశుసంక్షేమ శాఖామాత్యులు ధనసరి అనసూయ సీతక్క ఉన్నారు. అనంతరం రాఖీ పౌర్ణమి వెన్నెల లాంటిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళలందరికీ సీఎం రేవంత్‌రెడ్డి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.



# పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా అనుమతులు జారీ చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:** టిజి-ఐపాస్ పథకంలో భాగంగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరగా అనుమతులు జారీ చేయవలసిందిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ టీ-ప్రైడ్ పథకంలో భాగంగా 15మంది ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని వీరికి 46, 49లక్షల రూపాయలు సబ్సిడి మంజూరు చేసినట్లు తెలిపారు. టీజీ-ఐపాస్ పథకంలో భాగంగా మంజూరు కొరకు 43 యూనిట్లు 71 అనుమతుల కొరకు దరఖాస్తు చేసుకోన్నారని, వాటిలో 51 అనుమతులు వచ్చాయని ఈ యూనిట్లు 40.22 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడానికి అనుమతులు మంజూరు చేసినట్లు, ఈ యూనిట్ల ద్వారా 480 మందికి ఉపాధి కల్పించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం నవీన్‌కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సోదరీ సోదర అనుబంధాలకు ప్రతీక రక్షాబంధన్

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా, ప్రభాతవార్త :** జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలసదనం బాలలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక రక్షాబంధన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. రాఖీ పండగ సందర్భంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బాలలు కలెక్టర్ దివాకర్ టి.ఎస్.కు ఆడపిల్లలను రక్షిద్దాం ఆడిపిల్లను చదివిద్దాం అనే శీర్షికతో ఉన్నటువంటి రాఖీలను కట్టడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశమంతటా అన్నా చెల్లెలు అందరూ అత్యంత ప్రేమ ఆప్యాయతలతో జరుపుకునేటువంటి గొప్ప పండగ రక్షాబంధన్ అని, ఈ రక్షాబంధన్ సందర్భంగా బాలలందరూ బంగారు భవిష్యత్తును కలిగి ఉండాలని చక్కగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆశీర్వదించారు. ప్రభుత్వం బాలల కొరకు అనేక రకాలైనటువంటి రెసిడెన్షియల్ ఇతర హాస్టల్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని బాలల చదువుకు అత్యున్నత ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని, దీనిని బాలలందరూ సద్వినియోగం చేసుకొని మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని తెలిపారు. ఎకో ఫ్రెండ్లీ రాఖీలను ఉపయోగించడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. పర్యావరణంలో కొంతవరకు ప్లాస్టిక్‌ను తగ్గించడంలో మన వంతు సహకారం అందిద్దామన్నారు. మనం రోజు ప్లాస్టిక్‌తో చాలా హానికరమైన ప్రభావాలు వున్నాయని. ఇవి నీటి వనరులలో వ్యర్థాలుగా వెళ్లి, జంతువులు ఆహారంగా తీసుకోవడం వల్ల , జంతువుల మరణాన్ని కలిగిస్తాయని, జల జీవులకు సమస్యాత్మకం మారాయన్నారు. మన చుట్టూ స్వచ్ఛమైన గాలితో ఇక్కడ అటవీ ప్రాంతంలో ఉండటం శుభపరిణామన్నారు. ప్రకృతిని కూడా రక్షించడానికి ప్రతిఒక్కరూ సహజ ఉత్పత్తులను ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని జేఎం స్వర్ణలత లేనిన, జిల్లాల బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, బాలసదనం సూపరిండెంట్ సుమతి మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారుల బాలసదనం బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రముఖ ప్రాధాన్యత ఇవ్వండి.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి.తో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నరపజావాణి, ప్రజాదర్బార్‌కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలకు సంబంధించిన 05 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలో ఇప్పటివరకు పెండింగ్‌లోఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖల మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగోన్ల ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో డిఎం అండ్ హెచ్ఓ అప్పయ్య డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పోరేషన్ ఈడి తుల రవవి, ఇతర అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.


# విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జయశంకర్ భూపాలపల్లి : పలిమెల,మహదేవ్‌పుర్, గోరికొత్తపల్లి
జనగామ : స్టేషన్‌ఘన్‌పూర్, జాఫర్‌ఘడ్, కొడకండ్ల
ములుగు : ములుగు టౌన్, ములుగు రూరల్,వెంకటాపుర్
మహబూబాబాద్ : దోర్నకల్, మహబూబాబాద్ టౌన్,
మహబూబాబాద్ క్రైం, పెద్ద వంగర, తొర్రూరు రూరల్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364